1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ-వేములపల్లి

మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత రబీలో ఎన్నో కష్టనష్టాలకు వోర్చి పండించిన పంటను మిల్లులకు తరలించగా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటడంతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. కొద్ది మొత్తంలోచేతికి అందిన పంటను అమ్ముకుంటున్నారన్నారు. ఇదే అదనుగా భావించిన మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని రూ.2200 కు మాత్రమే విక్రయిస్తున్నారన్నారు. మొదట్లో వచ్చిన ధాన్యానికి 2700 రూపాయలకు కొనుగోలు చేశారన్నారు. వెంటనే అధికారులు దృష్టి సారించి రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రొండి శ్రీనివాస్, చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, విష్ణు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండను కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతుల కుటుంబాలకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. దేవరకొండ మండలం కర్నాటి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంబోతు తండా, జాల్ తండాలో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం సీపీఐ(ఎం) బృందం పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య, రైతులు ఆంబోత్ మౌనిక, నరేష్, రమేష్, ఆంబోతు బొజ్జ, ఆంబోతు చందర, రిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో ముసలం..

- సైదిరెడ్డి చేరికపై దుమారం
- కబ్జాకోరునీ ఎలా చేర్చుకుంటార నీ ప్రశ్న
- సీనియర్లను కాదని ఎంపీ టికెట్ ఎలా ఇస్తారు?
- మా దారి మేం చూసుకుంటాం అంటున్న సీనియర్లు
- అయోమయంలో అధిష్టానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ నేత హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీజేపీలో చేరడంతో ఆ పార్టీలో ముసలం రాజుకొని దుమారం రేకెత్తిస్తున్నది. స్వార్థం కోసం పార్టీలో చేరిన సైదిరెడ్డికి ప్రాధాన్యత ఇస్తే ఊరుకునేది లేదని బీజేపీ సీనియర్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నల్గొండ పార్లమెంట్ టికెట్ ఆయనకు కేటాయిస్తారని ప్రచారం జరగడంతో సీనియర్ల తమని కాదని వేరే వారికి ఎలా ఇస్తారని అధిష్టానం ముందు గట్టి పట్టుబట్టుతున్నారు. సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం గుర్రంబోడులో గిరిజనుల భూములను ఆక్రమించారని సైదిరెడ్డిపై గతంలో ఆరోపణలు వచ్చాయి. 2021 ఫిబ్రవరిలో గిరిజన రైతు భరోసా పేరిట అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించగా ఆ సమయంలో ఎమ్మెల్యే హెూదాలో ఉన్న సైదిరెడ్డి తమ అనుచరులతో పోలీసులతో దాడులు చేయించారని పైగా అక్రమ కేసులు పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడంపై నల్గొండ, సూర్యాపేట జిల్లా బీజేపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే తమను కాదని, తమ తమ నాయకులు కార్యకర్తలపై దాడులు చేయించి అక్రమ కేసులు బనాయించిన వారిని పార్టీలో ప్రార్ధన చేస్తే ఊరుకునేది లేదని అధిష్టానానికి హెచ్చరిస్తున్నారు. దేనితో స్థానిక నేతలు వ్యతిరేకత ఉండడంతో అధిష్టానం ఏం చేయలేక అయోమయంలో పడింది.

కబ్జా భూములు కాపాడుకోవడం కోసమే చేరిక..?

2019 నుండి 2024 వరకు హుజూర్నగర్ ఎమ్మెల్యేగా సానంపూడి సైదిరెడ్డి కొనసాగారు. ఆయన హయాంలో మట్టంపల్లి మండలం గుర్రం బోడు లో సర్వేనెంబర్ 540 లో 1876 ఎకరాలు గిరిజన భూములను స్థానిక టిఆర్ఎస్ నేతలు బినామీల పేర్లతో ఆక్రమించారని దీని వెనుక ఎమ్మెల్యే సైదిరెడ్డి హస్తం ఉందని గతంలో ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం అతను ఓడిపోవడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఉత్తంకుమార్ రెడ్డి మంత్రి కావడంతో ఆక్రమించుకున్న భూములకు ఎక్కడ ఏసరు వస్తుందని ఆలోచనతో ముందు జాగ్రత్త తోనే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో చేరినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ పార్టీ నుంచి ఎంపీ టికెట్ సాధించి పోటీ చేయాలని గెలిచిన, ఓడిన కేంద్రంలో మాత్రం బిజెపి ప్రభుత్వ అధికారులకు వస్తుందని దాంతో ఆక్రమన భూములకు డోకా ఉండదని భావనతోనే ఆ పార్టీలో చేరినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

జీవించుకోలేకపోతున్న బిజెపి జిల్లా నాయకులు

మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బిజెపిలో చేరికపై ఆ పార్టీలో సూర్యాపేట, నల్గొండ జిల్లా నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆక్రమించుకున్న భూములను కాపాడుకోవడం కోసమే పార్టీలోకి వచ్చాడని అలాంటివారిని ఎలా చేర్చుకుంటారని జిల్లా నేతలు అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. కనీసం జిల్లా నేతలకు సమాచారం ఇవ్వకుండా సైదిరెడ్డిలు చేర్చుకోవడం పట్ల అధిష్టానం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

భూముల ఆక్రమణ పై అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో గిరిజన రైతు భరోసా పేరిట ఆ భూములను పరిశీలించేందుకు వెళ్లగా ఆ సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు, పోలీసులు దాడులకు దిగి తమ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులను గాయపరిచారని ఆరోపిస్తున్నారు. పైగా 30 మందిపై అక్రమ కేసులు బనాయించి 80 రోజులపాటు నాయకులు జైల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలపై దాడులు చేసి అక్రమం కేసులు బనాయించిన నాయకుల్ని ఎలా పార్టీలో చేసుకుంటారని బిజెపి నేతలు ప్రశ్నిస్తున్నారు. పార్టీలో చేర్చుకోవడం కాకుండా ఎంపీ టికెట్ కేటాయిస్తే ఊరుకునేది లేదని ఆయా జిల్లాల బిజెపి నేతలు ఇప్పటికే అధిష్టానానికి అల్టిమేట్ జారీ చేసినట్లు సమాచారం. కార్యకర్తల అభిప్రాయాల వ్యతిరేకంగా సైదిరెడ్డికి టికెట్ ఇస్తే పెద్ద ఎత్తున తాము కూడా పార్టీ మారుతామని హెచ్చరిస్తున్నారు. కాగా బిజెపి నుంచి సీనియర్ నాయకులు. గొంగడి మనోహర్ రెడ్డి, నూకల నరసింహారెడ్డి, జితేందర్ కుమార్, బండారు ప్రసాద్, గోలి మధుసూదన్, రంజిత్ యాదవ్, పెరిక సురేష్ పోటీలో ఉన్నారు. ఇప్పుడు సైదిరెడ్డి కూడా ఎంపీ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. సైదిరెడ్డికి టికెట్ ఇస్తే బిజెపిలో పెద్ద ఎత్తున ముసలం రాజుకొని సీనియర్ నాయకులు పార్టీ మారే అవకాశం ఉంది. గెలిచే పరిస్థితి లేని ఆ పార్టీలో టికెట్ కోసం పోటీ ఉండడం ఆశ్చర్య కలిగిస్తుంది.

సైదిరెడ్డి తీరుతో గులాబీ శ్రేణుల్లో అసహనం..

శానంపూడి సైదిరెడ్డి ఆకస్మాత్తుగా బిజెపిలో చేరిన వెనుక అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎవరైనా పార్టీ మారేటప్పుడు నియోజవర్గంలోని కార్యకర్తలు నాయకులతో పలుమార్లు సమావేశాలు జరిపి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కార్యకర్తలు సూచన మేరకు పార్టీ ఫిరాయింపులు చేస్తారు కానీ సైదిరెడ్డి మాత్రం నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలకు కనీసం సమాచారం ఇవ్వకుండానే ఏకంగా ఢిల్లీకి వెళ్లి అక్కడ తెలంగాణ ఇన్చార్జి తరుణ్ చుగ్, ఎంపీ లక్ష్మణ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉండడంతో అతనిని ఎదుర్కొనలేక తాను చేసిన కబ్జా భూములు పోతాయనే భయంతో కేంద్రంలో అధికారంలో బిజెపి పార్టీలో చేరినట్లు గులాబీ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఆ భూములను కాపాడుకోవడం కోసమే పార్టీ మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తన రాజకీయ గురువు అయిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కూడా ఊహకందని విధంగా పార్టీ మారడంపై ఆ పార్టీ శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ కోసం అమరుడైన శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మకి కేటాయించాల్సిన టికెట్ ఆమెను కాదని మూడుసార్లు సైదిరెడ్డి కి టికెట్ కేటాయించి ఎమ్మెల్యే చేస్తే చివరికి పార్టీ మారడం పై అతని స్వార్థం ఏమిటో అర్థం అవుతుందని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. ఇలాంటి నాయకుడికి ఇన్నాళ్లు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసుకొని గులాబీ శ్రేణులు సిగ్గుపడుతున్నారు.

మెండె మల్లయ్యకు నివాళులర్పించిన చెరుపల్లి సీతారాములు



నవతెలంగాన-చిట్యాలటౌన్

సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య మామ మెండె మల్లయ్య (90) అకాల మరణం పట్ల ఆపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో మంగళవారం మల్లయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లయ్య భార్య, ఇద్దరు కుమారులు చనిపోయిన తర్వాత ధైర్యంగా కుటుంబానికి అండగా ఉన్నారని కొనియాడారు.పార్టీ సానుభూతి పరుడిగా ఉండి,శంకరయ్యకు మేనమామనే కాకుండా కుమార్తె పద్మను ఇచ్చారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చినవెంకులు, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహతదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి పర్యటన

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నేడు జిల్లాలో పర్యటించనున్నారు.ఉదయం 10 గంటలకు నల్గొండ చేరుకుంటారు.నల్గొండ బైపాస్ వద్ద రూ.54 కోట్లతో నిర్మిస్తున్న సీసీరోడ్డు,డ్రయినేజీ నిర్మాణపనులకు శంఖుస్థాపన చేస్తారు. అనంతరం నల్గొండ బైపాస్ వద్ద రూ.1.5 కోట్లతో నిర్మించనున్న స్ట్రీట్‌ఫుడ్ కోర్టుకు శంకుస్థాపన చేస్తారు.తదుపరి ఉదయం11 గంటలకు నల్గొండ మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న మున్సిపాలిటీ రివ్యూ మీటింగ్‌లో పాల్గొంటారు. తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌కు తిరిగివెళ్తారు.

కాంగ్రెస్ నుండి బహిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన నోముల మహేష్, నోముల మల్లేష్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున కాంగ్రెస్ నుండి బహిష్కరించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సీసీరోడ్ల శంకుస్థాపన సందర్భంగా పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని టేకులగూడెం వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను చింపి కాంగ్రెస్ కార్యకర్తపై చేయి చేసుకున్నందుకుగాను సస్పెండ్ చేశామన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్న నారాయణదాసు రోజా రాణి అనారోగ్య కారణంగా ఇటీవల మరణించారు.ఆమె కుమారుడు నాగఫణీంద్ర పైచదువుల కొరకు చిట్యాల మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,జిల్లాలోని పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లంతా కలిసి రూ.71 వేల ఆర్థికసాయాన్ని మంగళవారం ఎంఈఓ కూకుట్ల నర్సింహ చేతుల మీదుగా నాగఫణీంద్ర కు అందజేశారు.

వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్



వాసవి క్లబ్ కపుల్స్ నకిరేకల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ లోని గీతా మందిరములో అధ్యక్షుడు గుండా కరుణా నరేందర్ మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్యవైశ్య వాసవి క్లబ్ మహిళలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివకోటి ఆంజనేయులుగుప్త , చార్టెడ్ అధ్యక్షుడు గుండా కళ్యాణిగోపి,క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రాగ కవిత రఘునాథ్, క్లబ్ కోశాధికారి బచ్చు శ్రీదేవి శ్రీనివాస్, నల్లగొండ సత్యనారాయణ, ఉప్పల శివ క్రిష్ణ, కందగట్ల భవాని పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కందికంటి పిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం ఆమె మృతదేహాన్ని బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ అవసరాల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట నాయకులు బచ్చుపల్లి మునేందర్‌రావు, కందికంటి అంజయ్య ,కందికంటి పిచ్చయ్య, కందికంటి యల్లయ్య,కందికంటి మహేష్ ఉన్నారు.

టీఆర్ఎస్ వారిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దు

నవతెలంగాన-చిట్యాలటౌన్

టీఆర్ఎస్ అధికారం కోల్పోగానే జీర్ణించుకోలేని కొంతమంది ప్రజాప్రతినిధులు,నాయకులు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని,వారిని పార్టీలో చేర్చుకోవద్దని చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు జిట్టాభిక్షం పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.పార్టీని కాపాడుకుంటూ కష్టకాలంలో సైతం పార్టీలో కొనసాగిన వారికి వీరి చేరికతో అన్యాయం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు పనిచేసిన వారిని ఎలా పార్టీలోకి తీసుకుంటారన్నారు.ఈ విషయంలో పార్టీ పెద్దలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉపసంహరించుకోవాలి

- వేసవి సెలవుల్లో ఒక్కపూట బదులు నిర్వహించాలి
- సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సీఎం రేవంత్‌రెడ్డి అంగన్వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, బయోమెట్రిక్ విధానాన్ని పెట్టాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్త పిలుపులో భాగంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి భారీధర్నా నిర్వహించారు.ధర్నాకు వీరారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 48 ఏండ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు, వాటి పరిష్కారాల గురించి తగు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ కుటుంబ సర్వేలు చేయాలని, బీఎల్‌ఓ డ్యూటీలు చేయాలని, పలు రకాల ప్రభుత్వ పనులు అప్పగించి, స్కీముల ఉద్దేశం నెరవేర్చకుండా అనేక రకాల పనిభారం మోపుతున్నారన్నారు.ఎండాకాలం వచ్చినందున ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా అంగన్వాడీకేంద్రాలలో కూడా ఒక్కపూట బడి నిర్వహించాలని, మే నెల పూర్తిగా నెలరోజులు సెలవులివ్వాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 రోజులపాటు నిర్వహించిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం చేసిన సమ్మె ఒప్పందాల అమలుకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్పర్లకు పాత పద్ధతిలో పదవ తరగతి వరకు, 50 సంవత్సరాల వయస్సు వరకు పదోన్నతి అవకాశం కల్పించాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలిచ్చి ప్రభుత్వ ఉచిత గ్యారెంటీలను ఇతర సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.నాగమణి మాట్లాడుతూ ఆన్లైన్ సర్వేలు చేయించి చిన్న పిల్లలకు సేవలు అందించకుండా ప్రభుత్వం ఇతర పనులకు వాడుకుంటున్నారని విమర్శించారు.ఫోన్‌కి నెట్ సౌకర్యం సరిగ్గా లేక పోవడం వలన అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పీఆర్సీ 5 శాతం, సమ్మె కాలం వేతనాలు, వేసవి సెలవులు, ప్రమాదబీమా సౌకర్యాలను, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు తగిన నిధులతో కూడిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సెంటర్ అద్దెలు, గ్యాస్ బిల్లులు, ఆరోగ్యలక్ష్మి, మెనూచార్జీలను మూడునెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా ను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి బి.పార్వతి పాల్గొని మాట్లాడారు. ధర్నా అనంతరం కలెక్టర్, డీడబ్ల్యూఓ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, ఆదిమల్ల సుధీర్, యూనియన్ జిల్లా నాయకులు సుభాషిని, సరిత, సముద్రమ్మ, సునంద, శోభా, లూర్తుమేరి, అరుణ, అండాలు, చంద్రమ్మ, లక్ష్మి, మంగమ్మ, ఎల్లమ్మ, గౌరీ, స్వరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

మసీద్‌లో ఎమ్మెల్యే ప్రార్ధనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పవిత్ర రంజాన్ నెల మాసం ప్రారంభం సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులతో రంజాన్ మాసం మొదటిరోజు మంగళవారం పట్టణంలోని ప్రధాన మసీద్.. మసీద్-ఎ-అరాఫత్ (చిన్న మస్జిద్) లో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నమాజ్ చదివి రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు తెలపారు. మజీద్ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులు ముస్లిం సోదర సోదరీమణులు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి ప్రార్ధనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు భాషా భాయ్ కార్యదర్శి రహీం, బాబ్ భాయ్, మూర్తుజా, కౌన్సిలర్ జాని, మొయిజ్, నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ వర్తింపజేయాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్లగొండ మున్సిపాలిటీలో గత ఐదు సంవత్స రాలుగా పనిచేస్తున్న సుమారు 110 మంది కార్మికులకు వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నలగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ పీఎఫ్,ఈఎస్ఐ వర్తింప చేయకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు.పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరుతున్న కార్మికులను బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఏరియర్స్ 110 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో భాస్కర్, మోహన్,సునీత, జానయ్య, రాము, సైదమ్మ, నాగరాజు, నగేష్, కిరణ్, నరసింహ ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కార్మికుల వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేశారు గత ఆరు ఏడు నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అవసరమైన యూనిఫాం బూట్లు పరికరాలు సరఫరా చేయాలన్నారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, దయనంద్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారి నిర్లక్ష్యంతో రెండు గేదెలు మృతి !

నవతెలంగాణ-చింతపల్లి

పశు వైద్యాధికారి నిర్లక్ష్యంతో రెండు గేదెలు మృతి చెందిన ఘటన మంగళవారం చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలేపల్లి రాంనగర్ పాలెం తండాకు చెందిన నేనావత్ తేజ(సేవ్య)కు చెందిన తన పాడి గేదెలు అనారోగ్యం పాలైనాయని మండల పశువైద్యాధికారికి పలుమార్లు ఫోన్ చేయగా స్పందించలేదని, స్పందించినా.. ప్రతిసారి తాము అందుబాటులో ఉండమని ప్రైవేట్‌లో చూయించుకొని మందులు వాడుకోవాలని మండల పశు వైద్యాధికారి తెలిపారని వారన్నారు. తన గేదెల మృతికి పశువైద్యాధికారి నిర్లక్ష్యమే కారణమని బాధితుడు ఆరోపించాడు. దాదాపుగా లక్ష 50 వేల రూపాయలు నష్టం వచ్చిందని, నాకు న్యాయం చేసి, వెటర్నరీడాక్టర్ పై చర్య తీసుకోవాలని కోరారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-వేములపల్లి

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు గత సంవత్సరం లేప్రసి సర్వే నిర్వహించారన్నారు .కానీ దానికి సంబంధించిన వేతనాలు నేటి వరకు చెల్లించలేదన్నారు.పెండింగ్లో ఉన్న వేతనాలన్నీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు .లెప్రసీ సర్వేకు మగ వాలంటీర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు రాధిక సుజాత, దేవకమ్మ ,కవిత ,రేణుక, లక్ష్మీ, రజిత ,నాయకులు వెంకటయ్య, విష్ణు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా గొర్రెల కాపరి ఆత్మహత్య

నవతెలంగాణ-వేములపల్లి

అనుమానాస్పద స్థితిలో గొర్రెల కాపరి మృతిచెందిన ఘటన మంగళవారం తెల్లవారు జామున మండల కేంద్రం సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర మండలం, హాజిలాపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కుర్వ మహేష్(22) మండల కేంద్రం సమీపంలోని పంట పొలాల వద్ద మోదుగు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గొర్రెలను సోమవారం రాత్రిపూట ఒక దగ్గర చేర్చి నిద్రించారు. మంగళవారం ఉదయం తోటి వారు లేచి చూసే వరకు చెట్టుకు వేలాడుతున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియకపోవడంతో మృతిపై అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రూ.2లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-చండూరు



స్థానిక మున్సిపల్ కేంద్రానికి చెందిన మహమ్మద్ నజీర్ కూతురు ఎదుగుదల లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న పాపను హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చూపించగా వైద్య ఖర్చులు ఎక్కువ అవుతాయని చెప్పడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకురాగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కి తెలియజే యగా వెంటనే స్పందించి రూ.2.10లక్షల ఎల్‌ఓసీని స్థానిక నాయకులు మహమ్మద్ నజీర్ కు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు రాజగోపాల్‌రెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దోటి సుజాతవెంకటేష్‌యాదవ్, డా.కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కలిమికొండజనార్దన్, కోఆప్షన్ సభ్యులు ముజ్జు,బీమానపల్లిశేఖర్,కారింగు రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య, బూతరాజు వేణు, ఐతరాజు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



నవతెలంగాణ మిర్యాలగూడ

బీఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి దామరచర్ల మండలం గణేష్ పహాడ్ గ్రామములో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళా ప్రదర్శన విషయంలో రెండు వర్గాలకు జరిగిన గొడవలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ సైదు తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. మంగళవారం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు రమావత్ సైదూను పరామర్శించి మాట్లాడారు. ఈ ఘటనకు కారణమైన వారిని చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులను కోరారు. వారి వెంట జెడ్పీటీసీ ఆంగోతూ లలిత హాతిరం నాయక్, మాజీ సర్పంచ్ లు, గ్రామ పెద్దలు,మాజీ వార్డు మెంబర్ లు, వైద్యులు తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బక్కమంతులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మర్రిచెట్టు వద్ద భారీనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేయించిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణపనులను మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో



కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సోమిరెడ్డి గోవిందరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ గోల చంద్రం,గంగసాని ఎల్లారెడ్డి, రాజమోహన్‌రెడ్డి, తిరపయ్య నాగిరెడ్డి లింగారెడ్డి, పిచ్చయ్య, సైదులు, జానమ్మ, గురవయ్య, అంజి, నాగిరెడ్డి,సైదుహుస్సేన్, వెంకటరెడ్డి, పోశాలు,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లలకు ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-కోదాదరూరల్

ఆడపిల్లలకు ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యమని జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో తెలంగాణ మహిళాశక్తి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్న సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి సారథ్యంలో హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభకు స్థానిక జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాలచైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహిళలతో హైదరాబాదుకు తరలివెళ్లారు. తెలంగాణ మహిళా శక్తి శ్రీకారం ఉద్దేశం మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకం పునర్ ప్రారంభించడం జరుగుతుందన్నారు.63.86 లక్షల మహిళలకు రూ.5 లక్షల జీవితబీమా, తొలి ఏడాది ఒక్కో గ్రామ సంఘానికి కోటి చొప్పున రూ.5000 కోట్ల మంజూరు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

శివాలయానికి ఆభరణాల బహూకరణ

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని కోదండ రామాలయంలో శివాలయం ఆలయ ధ్వజస్తంభాన్ని, దానికి ఇత్తడి తొడుగులు, స్వామివారికి వెండి ఆభరణాలను శ్రీ కోదండ రామచంద్ర స్వామి దేవాలయ ధర్మకర్త నాగుబండి రంగాకు అందజేసినట్లు దాతలు శారద రాజశేఖర్ వారి కుమారులు సూర్యవంశీ శివదత్తులు తెలిపారు.మంగళవారం పట్టణంలో ప్రతిష్ఠామహోత్సవం జరుపబోతున్న కోదండ రామాలయంలో వేంచేసి



యున్న అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వరస్వామి వారి ఆలయానికి ఆలయ ధ్వజ స్తంభం, ఇత్తడి తొడుగు స్వామివారికి వెండి ఆభర ణాలను గన్నవరపు శారద రాజశేఖర్ లు కోదండ రామా లయ ప్రతిష్ఠా ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి అందజేశామన్నారు.ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాపన మహెూత్సవంలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ప్రజలందర్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్మాణ కమిటీ సభ్యులు పైడిమరి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, గరిడేపల్లి లక్ష్మణ్‌రావు,పందిరి సత్యనారాయణ పాల్గొన్నారు.



మహిళల హక్కులకై నిరంతరం పోరాడేది ఐద్వా ఒక్కటే

- ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ


నవతెలంగాణ-సూర్యాపేట

నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించేది ఐద్వా మాత్రమేనని ఐద్వా జిల్లా కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో సంఘం జెండాను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు.1980లో మోటూరి ఉదయం ఆధ్వర్యంలో ఆంధ్రా మహిళా సంఘంగా ఏర్పడి 1981 ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)గా ఏర్పడిందని వివరించారు.మహిళలకు రక్షణగా ఉంటూ మహిళ హక్కుల సాధనకై నిరంతరం మహిళలపై జరుగుతున్న దాడులకు, హింసకు, హత్యలకు, హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని పేర్కొన్నారు.బిల్‌కీస్ భాను కేసులో నిందితులను విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా ఆలిండియా నాయకురాలు సుభాషిని ఆలీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి దోషులను జైలుకు పంపే వరకు పోరాడిన చరిత్ర ఐద్వాకు ఉన్నదన్నారు.అలాగే ఢిల్లీలో జరిగిన ఘటనపై, హత్రాస్‌లో జరిగిన ఘటనపై మొట్టమొదట పోరాటం చేసింది తమ సంఘమేనన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు మద్దెల జ్యోతి, అండం నారాయణమ్మ, రాములమ్మ ఎల్లమ్మ, సుజాత, కవిత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

నవతెలంగాణ-మునగాల

ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అరెకరంలోనైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి కోరారు.మంగళవారం మున గాల మండలం ఆకు పాముల గ్రామంలో ప్రకృతి వ్యవ సాయంపై నిర్వహించిన అవ గాహనా కార్యక్రమంలో



ఆయన మాట్లాడారు.నేల ఆరోగ్యమే పంట ఆరోగ్య మన్నారు. పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని గుర్తుచేశారు. భూసారం పెరగా లంటే ఘనజీవామృతం,ద్రవ జీవా మృతం,పశువుల పెంట ఉపయోగించాలన్నారు. అలాగే పంటలలో ఆశించే చీడ పీడలను నివారణకు నీమస్త్రం, వేప గింజలు, వావిలాకు,తుటికాడ, ఆవు మూత్రం,పేడ, ఇంగువ ద్రావణాలను తయారు చేసుకొని పంటలపై వినియోగిస్తే సమర్థవంతంగా పనిచేస్తుం దన్నారు.మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం తప్పనిసరిగా చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు వెంకటరామయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

కోదాడరూరల్: మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి విద్యుద్ఘాతమై మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన షేక్ జానీమియా తండ్రి షేక్ మస్తాన్(35) వృత్తి ఎలక్ట్రీషియన్. సోమవారం తన ఇంటిలో కరెంటు వైర్ తెగగా దాని రిపేర్ చేస్తుండగా విద్యుద్ఘాతానికి గురై కింద పడిపోగా ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని భార్య షేక్ రజియాభేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో..

పెరిగిన ధరలకనుగుణంగా కనీసవేతనాలు పెంచాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర ప్రభుత్వ 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కు కనీస వేతనాల చట్టం ఆధారంగా కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళ వారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో జరిగిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు.2024 జనవరి 29 ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి ఏదైనా అభ్యంతరాలు ఉంటే మార్చి 31 లోపు అభ్యంతరాలు, సూచనలు ఉంటే తెలపాలని కార్మిక సంఘాలకు జీవో జారీ చేసి తూతూమంత్రంగా చర్చలు జరిపినట్లు చేసీ కంపెనీ యజమాన సంఘాలూ చెప్పినట్లుగానే విని కనీస వేతనం సలహా మండలి 2014బి2023 సూచనలు పక్కకి నెట్టి పారిశ్రామిక యజమాన సంఘాల బొజ్జలు నింపే ప్రయత్నం చేసిందన్నారు.పాత సీసాలో కొత్త సార మాదిరిగా పాత జీవోల మూల వేతనానికి పెరిగిన డీఏ పాయింట్లను కలిపి కొత్త రేట్లను ప్రకటించడం వల్ల వేతనాలు ఏమాత్రం పెరగలేదని విమర్శించారు.అక్ట్రాయిడ్ ఫార్ములా, సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఐటీయూ రాష్ట్ర న్యాయకత్వం కలిసి నప్పుడు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలు పెంచాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందించి తీరా వేతన సలహా మండలి సూచనలు, సలహాలు పట్టించుకోకుండా, యాజమానుల సంఘాల నేతలు చెప్పినట్లుగా విని కార్మికుల పొట్టలు కొట్టే నిర్ణయాలు తీసుకోవడం అన్యాయమన్నారు.నరేంద్రమోడీ లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల కనీస వేతనాలు అమలు చేయకుండా, పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులను తేవడం కోట్లాది మంది కార్మికులను బజారు పాలు చేసి సంపన్నుల ఖజానా నింపే ప్రయత్నం చేస్తున్నారన్నారు సీఎం రేవంత్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు, వేలు ముద్రలు పెట్టాలని చూస్తూ ఆంగని వాడి టీచర్లు అండ్ ఆయాలు జీతాలు పెంచే ఆలోచనల్ని గాలికి వదిలి, పనిభారం పెంచి కనీస వేతనాలు అమలు చేయకుండా తాత్సారం చేయడం అన్యాయమన్నారు.రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం కార్మికులను మతం, కులం పేరుతో చీలికలు తెచ్చి మనువాదచట్టాలను అమలు చేయాలని చూస్తుందని ఆయన తెలిపారు.రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకొని కార్మికులు, రైతు వ్యవసాయసంఘాలతో కలిసి పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 50వేల మంది హమాలీ కార్మికుల కోసం మార్చి 26,27 న జిల్లా వ్యాప్తంగా జీపు జాత ద్వారా ఊరూరా హామాలిలను చైతన్యం చేసీ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేస్తామని తెలిపారు.ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు అధ్యక్షత వహించగా శ్రామిక మహిళాజిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి, శీలం శ్రీను, ఆంగని టీచర్ల సంఘం జిల్లా కన్వీనర్ బోలిషెట్టి భాస్కరమ్మ, ఎం.శేఖర్,యాకూబ్, వట్టెపు సైదులు, ముత్యాలు, అనంత్‌ప్రకాశ్, రణపంగ కృష్ణ, వళ్లపు దాసు సాయికుమార్, స్వరాజ్యం, మధ్యాహ్న భోజన నాయకురాలు గీత,ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బత్తుల సుధాకర్, సరస్వతి,వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల కన్నీటి కష్టాలు

- ఎస్సారెస్పీ నీటి విడుదల జాప్యంతో ఎండుతున్న వరి పొలాలు

నవతెలంగాణ-నూతనకల్

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి చేసినప్పటికీ అతి దగ్గరగా ఉన్న ,నూతనకల్ మండలానికి సాగునీరు అందక రైతులు అనేక అష్ట కష్టాల పాలవుతున్నారు.వారబందీ మాదిరిగా నీటిని విడుదల చేస్తున్న నీటి శాఖ అధికారులు నీరును అధిక మోతాదులో విడుదల చేయకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల చెరువులకు అందక భూగర్భజలాలు అడుగంటి బావులు ఎండిపోయి బోర్లు నీళ్ల సరిగ్గా పోయాక వందల ఎకరాలు వరి ఎండిపోయి పశువుల పాలైతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గేటుకు అడ్డంగా ఉన్న చెత్తను తొలగిస్తున్న రైతులు

ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు తుంగతుర్తి మండల పరిధిలోని జలాల్‌పురం వద్ద 69 డీపీఎం వద్ద కాలువ గేటుకు అడ్డంగా ఉన్న సర్కారు ,ముళ్ళ చెట్లు ,కంప చెట్లు ను తొలగించుతున్నారు . 22 /R కాలువలకు నీటి సరఫరా కాక పొలాలు ఎండడంతో



పరిధిలోని చీల్పకుంట్ల గ్రామానికి చెందిన రైతులు అక్కడికి చేరుకొని స్వయంగా కంప చెట్లను తొలగించారు.ఎండుతున్న పొలాలను చూసి సాగునీటి కోసం కష్టపడుతున్నామని, ఇకనైనా అధికారులు స్పందించి విడుదల చేయాలని కోరుతున్నారు.

ఎస్సారెస్పీ అధికారులు నీటి సరఫరా ఆటంకాలను తొలగించాలి కూసుగోపాల్



ఎస్సారెస్పీ కాలువలు పారుతున్న నీటికి అడ్డంగా ఉన్న కంపచెట్లను, మట్టి దుప్పలను అధికారులు స్పందించి వెంటనే తొలగి ంచాలి.

పూర్తిస్థాయిలో నీటి సరఫరా కోసం కృషి చేస్తాం
ఎస్సారెస్పీ డీఈ హరికృష్ణ

69వ డిపిఎంకు కాలువకు నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేశామని అన్ని గ్రామాలకు నీరు చేరుతాయి.ఇటీవల కాలువకు అడ్డు ఉన్న చెట్లను తొలగించాం. కొంతమంది రైతులు తమ గ్రామానికే నీరు అధిక ప్రవాహంగా రావాలనే ఉద్దేశంతో కంపచెట్లను అడ్డు పెడుతున్నారు. నీటి ప్రవాహానికి చెట్లు అడ్డుగా ఉన్నాయనే విషయం తన దృష్టికి రాలేదు.వెంటనే నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించి తొలగించి సాధ్యమైనంత వరకు సరఫరా చేస్తాం.

కరువు పాపం కాంగ్రెస్‌దే



- కేసీఆర్ ఉంటే కరువొచ్చేది కాదు
- కరువు సమీక్షలు పెట్టాలి
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

కరువు పాపం కాంగ్రెస్‌దేనని,ఎమ్మెల్యేలను కొనేందుకు గేట్లు తెరవడం కాదు ఎండుతున్న పంటలకు సాగర్- శ్రీశైలం కాళేశ్వరం గేట్లు ఎత్తండని సూర్యాపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ఎంపీ ల్యాండ్స్ నిధులతో దురాజ్‌పల్లి గ్రామంలో గల లింగమంతుల స్వామి గుట్ట పై నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గేట్లు తెరిస్తే బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సూర్యాపేట జగదీష్ రెడ్డి స్పందించి కౌంటర్ వేశారు .ఎమ్మెల్యేలను కొనాలనే సోయి తప్ప ప్రజల కష్టాలపై కాంగ్రెస్ కి పట్టింపు లేదన్నారు.వ్యాపారులను బెదిరించి ఢిల్లీకి ముడుపుల సోయి తప్ప సీఎం కి వేరే యావ లేదన్నారు.ఇక ఎన్ని అబద్దాలు చెప్పినా, ప్రజలు కాంగ్రెస్ ని నమ్మే పరిస్థితి లేదన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలే కాంగ్రెస్ గేట్లు బద్దలుగొట్టేలా ఉన్నారని అన్నారు.మూడు నెలల్లో విఫలమైన ప్రభుత్వంగా తెలంగాణా లో ని కాంగ్రెస్ నిలబడిందని అన్నారు.కేసీఆర్ ఉంటే కరువొచ్చేది కాదన్నారు.డ్రామాలాడి ప్రభుత్వం నడపడం మానివేసి ఇప్పటికైనా దమ్ముంటే సాగు నీరు ఇవ్వండి , కరువు సమీక్షలు చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పాత వెలుగులు పోయి చీకట్లు వచ్చాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ పోయింది , సాగు తాగు నీరు లేదు , పంట పెట్టుబడి లేక తిరోగమన మార్పు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, వైస్‌చైర్మన్ కిషోర్, కౌన్సిలర్ భాష, డాక్టర్ రామ్మూర్తి,జటంగి వెంకటేశ్వర్లు, తండు శ్రీనివాస్యాయాదవ్, దారావత్ బాబునాయక్, ఉట్కూరి సైదులు, శ్రీనివాస్ యాదవ్, జీడి భిక్షం పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు పెద్దమ్మ మృతి

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ(96) మృతి చెందారు.మంగళవారం ఆమె మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సందర్శించి ఆమె మృతదేహంపై అరుణపతాకాన్ని కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వీరతెలంగాణ సాయుధపోరాటంలో బుర్కచర్ల గ్రామం ప్రముఖపాత్ర పోషించిందన్నారు.బురకచర్ల గ్రామంలో పంతంగి సాయిలు కీలకంగా పనిచేసే దొరలు, భూస్వాములు, జాగీర్‌దారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపారన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ఆ తర్వాత సీపీఐ(ఎం) వైపు వచ్చి కడదాకా పేద ప్రజల పక్షాన పని



చేశారని తెలిపారు.ఆయన భార్య పంతంగి పెద్దమ్మ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం కలిగి కడవరకు ఎర్రజెండా నీడలో పయనించారని గుర్తు చేశారు.ఆమె కుమారులు సైతం నేటి వరకు సిపిఎం రాజకీయాల్లో పనిచేస్తూ తల్లిదండ్రుల ఆశలను కొనసాగిస్తున్నారని అన్నారు. అమరులు పంతంగి సాయిలు, పెద్దమ్మల ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుర్కచర్ల మాజీ సర్పంచ్ ఉప్పునూతల నర్సయ్య, సీపీఐ(ఎం) మండలకమిటీ సభ్యులు గుంటగాని యేసు, కక్కిరేణి సత్యనారాయణ, కొండరాములు, నాయకులుజాన్‌వెస్లీ, కోట రవీందర్‌రెడ్డి,కొత్తగూడెం మాజీ సర్పంచ్ హనుమంతు, పంతంగి పెద్దమ్మ కుటుంబ సభ్యులు పంతంగినరసయ్య, గోపాల్, లింగమ్మ, పంతంగి రమేశ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని జెర్రిపోతులగూడెం జెడ్పీ హెచ్‌ఎస్‌లో ఆయోష ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు మంగళవారం పరీక్షాప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఆ ఫౌండేషన్ చైర్మెన్ ఇమ్రాన్, షేక్ గౌస్‌భేగం, కేశగాని లింగరాజు, షేక్‌రహీం, జానీపాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-కోదాదరూరల్

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం పట్టణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఆటో డ్రైవర్ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలన్నారు.ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అధిక సౌండ్లతో ఆటోలు నడిపితే చట్ట ప్రకారం హెచ్చరిం చారు. నిబంధనలను పాటించకపోతే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, హోంగార్డులు శేఖర్‌రెడ్డి, ఆటో డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.





పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకొని ఏపూర్ గ్రామంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు,డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సాన బోయిన ఉపేందర్‌ను మంగళవారం జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి,సీపీఐ(ఎం) సూర్యాపేట పట్టణ కార్యదర్శి సాయికుమార్ పరామర్శించారు. విశ్రాంతి తీసుకుంటూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉపేందర్ త్వరగా కోలుకోవాలని ప్రజా సమస్యలపై ఉద్యమించాలని వారు ఆకాంక్షించారు.

పిల్లలమర్రిలో ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో మహా శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి.సోమవారం రాత్రి త్రిశూల స్నానం, ఏకాంత సేవ, పండిత సన్మానం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిసినట్లు దేవాలయ కమిటీ చైర్మెన్ కోట్ల సైదులు మంగళవారం తెలిపారు.ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు పులి హరి ప్రసాద్ శర్మ, మునగలేటి సంతోష్ శర్మ కొట్ల నందీశ్వర శర్మ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలుపరుస్తున్న ముఖ్యమంత్రి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.గత ఎన్నికల ముందు సోనియాగాంధీ ప్రకటించిన ఆరుగ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసి ఆరో గ్యారెంటీ కూడా రెండు రోజుల్లో అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పావులు కదుపుతున్నాడని చెప్పార్చుతమ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు.పార్టీని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

మనువాద పునరుద్ధరణ కుట్రలను ప్రతిఘటిద్దాం

- పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులుస్వరూప

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మహిళలపై కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు,మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడాలని,మనువాద పునరుద్ధరణ కుట్రలను తిప్పికొట్టాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు స్వరూప పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంలో బాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ లో ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా



డుతూ గనిలో,పనిలో, కార్ఖానాల్లో పొగ గొట్టాలతో జీవితాన్ని కోల్పోతున్న శ్రామిక మహిళలు తమకు పని గంటలు తగ్గించాలని, పురుషులతో పాటు సమాన వేతనాలు చెల్లించాలన్నారు.ఓటింగ్‌లో తమకు హక్కులు కల్పించాలని, స్త్రీ పురుషులు సమానమే అనే నినాదంతో 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో మీటింగ్ నిర్వహించుకున్నరన్నారు.అన్నిట్లో పురుషులు స్త్రీలు సమాన హక్కులు సాధించుకునే విధంగా పోరాటాలు నిర్వహించాన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక, అధ్యక్షులు చంద్రకళ, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్యపిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి జయమ్మ, జిల్లా నాయకులు కవిత, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మంగమ్మ,పద్మ, రమణ, గౌరమ్మ, లక్ష్మి, శారద,రాధ, బాజి,కృష్ణవేణి,అనసుర్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కోదాడకు మంత్రులు రాక

నవతెలంగాణ-కోదాదరూరల్

నేడు మండల పరిధిలోని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అధ్యక్షతన జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు హాజరవుతున్నట్లు మంగళవారం ప్రకటనలో కాంగ్రెస్ నాయకులు సాథినేని అప్పారావు తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని మధ్యాహ్నం 1:30 రెడ్ల కుంట గ్రామంలో రెడ్లకుంట ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల శంకుస్థాపన కార్యక్రమం. రూ 47.54 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయ బడుతున్న రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 4460 ఎకరాలకు సాగు నీరు అందించబడుతుందన్నారు. ఈ పథకం ద్వారా రెడ్లకుంట, నల్లబండగూడెం, కాపుగల్లు గ్రామాలకు లబ్ది చేకూరుతుందన్నారు.రూ.5.30 కోట్లతో ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ, తద్వారా 5వేల ఎకరాలకు సాగు నీరందు తుందన్నారు.ఈ పథకం ద్వారా శాంతినగర్, గోండ్రియాల, బొజ్జగుడెంతండా, మొగలాయికోట, అన్నారం,లక్కారం,తమ్మరబండపాలెం, చిమిర్యాల, కొత్తగూడెం, నల్లబండగూడెం గ్రామాలకు లబ్ది చేకూరుతుందన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట చేతికి వచ్చే ముందు రైతే రాజు అన్న ప్రభుత్వాలు రైతులను విస్మరించా రన్నారు. నీరు లేక ఎండిపోయిన పొలా లకు ఎకరానికి నష్టపరిహారం రూ.30వేలి వ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ నీటిని చివరి



ఆయకట్టు వరకు నీళ్ల అందే టట్టు, చెరువులు, కుంటలు నింపాలని, రైతులను ఆదు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ, మండల నాయకులు డేగల వెంకటకృష్ణ,కొండేటి సంజీవరెడ్డి, అరుణోదయ జిల్లా నాయకులు బోల్లే వెంకన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సామా నర్సిరెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క, సీతారాం రెడ్డి, మాచి రెడ్డి, వీరారెడ్డి, సుదగాని వెంకన్న,బోయిని నాగయ్య, తాళ్లపల్లి లింగయ్య పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పదవ వార్డులో మంగళవారం రూ.2.5 లక్షల వ్యయంతో రోడ్డు మరమ్మతు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, లక్ష్మీనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, 12వ వార్డు కౌన్సిలర్ కురెళ్ళ కుమారస్వామి, కో ఆప్షన్ సభ్యులు షాహిన్ సుల్తానా, కాలనీ వాసులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నవతెలంగాణ-భువనగిరి

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భువనగిరి మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలో గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం స్థానిక విద్యానగర్ లో హ్యాపీ మిడోస్ ప్లే స్కూల్ విద్యానగర్‌లో అభినందన సభ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ హై స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ జయలక్ష్మి, గర్ల్స్ జిల్లా కన్వీనర్ కుకుట్ల శివాని, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి నేహాల్ ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్, సాయి బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణ, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య పాల్గొన్నారు.

భువనగిరిలో మారుతున్న రాజకీయ సమీకరణలు !

- పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల ఎంపిక
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల, మాజీ ఎంపీ గుత్తా దారెటు ?



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరిలో రాజకీయ సమీకరణలు అతివేగంగా మారుతున్నట్లు స్పష్టం అవుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. బీజేపీ ఒక అడుగు ముందుకు వేసి ముందుగానే భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌ను ప్రచార రంగంలోకి దింపేశారు. బలమైన సామాజిక వర్గానికి చెందిన వెనుకకు నెట్టడానికి కాంగ్రెస్ బీఆర్ఎస్‌లు సొంత ఇమేజ్‌తో పాటు ధన బలం ఉన్న వ్యక్తులను రంగంలోకి దింపే అవకాశం ఉంది. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని రెండు రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు రాజకీయ విశ్లేషకుల గుసగుసలు వినబడుతున్నాయి. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పైళ్లను దింపడానికి నలగొండ కు చెందిన కాంగ్రెస్ ఉద్దండులు ప్రయత్నాలు చేస్తున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజగోపాల్ రెడ్డిల కలిసి తమ కుటుంబానికి చెందిన వ్యక్తి లేక తమ సూచించిన వ్యక్తికి టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పాటు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పైళ్ల శేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. వీరు పైళ్ల శేఖర్ రెడ్డికి టికెట్ ఇప్పించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. పైల శేఖర్ రెడ్డి ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. బిఆర్ఎస్ నుండి జిట్టా బాలకృష్ణారెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి తన కొడుకు కోసం ఎంపీ సీటు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కెసిఆర్ నిర్వహించిన సమావేశానికి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పైళ్ల శేఖర్ రెడ్డి, గుప్తా సుఖేందర్ రెడ్డిలు గైరాజరైనట్లు సమాచారం.

ఎంపీ బరిలో వామపక్షం ?

భువనగిరి నియోజకవర్గం నుండి వామపక్షం అభ్యర్థిని బరిలోకి దింపే అవకాశాలు ఉన్నాయి. అందులో భాగంగా సిపిఐ, సిపిఎంలు వేరువేరుగా సమావేశాలు నిర్వహించి రాష్ట్ర రాజకీయాలపై విశ్లేషణ చేస్తున్నారు. మతతత్వ పార్టీ బిజెపిని ఓడించడంతోపాటు తమ రాజకీయ పటిష్టత కోసం వారు సమాలోచనలు చేస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో వామపక్షాలకు బలమైన కేడర్ ప్రజాబలం ఉంది.

వైభవంగా ధ్వజారోహణం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణ తిరుపతిగా పేరుందిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరం ఉదయం 8 గంటలకు అగ్ని ప్రతిష్ట తో పాటు ధ్వజారోహణ కార్యక్రమాలను పంచరాత్ర ఆగమ శాస్త్ర అనుసారం ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు యజ్ఞాచార్యులు అర్చక బృందం పారాయణికులు అత్యంత వైభవంగా చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో నూతన వస్త్రము పై గరత్మంతుని చిత్రమును చిత్రీకరించి అనేక ఉపచారంలతో మంత్రాలతో గరుడని ఆవాహన గావించి ధ్వజమును వివిధ రకాల పూల మాలలతో అలంకరించి అన్నమును నివేదన గావించిన అనంతరం మంగళ వాయిద్యాలతో వేద పారాయణ మధ్య ఈ వస్త్రాన్ని ధ్వజస్తంభానికి తాళ్లతో కట్టి ఆకాశంపై ఆరోహణ చేస్తారని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ,ఈఓ ఎం రామకృష్ణారావు ,డిఇఓ దోర్భాల భాస్కర్, ఏఈఓ లు గజ్వేల్ రఘు ,సూపర్డెంట్లు ,ఉద్యోగులు సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రోరల్ బాండ్లపై సుప్రీం తీర్పు అమలు చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఎలక్ట్రోలు బాండ్ల పై సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు డిమాండ్ చేశారు.మంగళవారం బాండ్ల విషయం పై యాదగిరిగుట్ట ఎస్బిఐ బ్యాంకు ముందు సిపిఎం ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన నిరసన తెలిపి ఎస్బిఐ మేనేజర్‌కుపలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ ఎస్బిఐ చైర్మన్ గడువు అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఇది మోడీ గారి అతిపెద్ద అవినీతి బాగోతామని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి నాయకులు బండ్రెడ్డి ఈశ్వర్ రెడ్డి జోగు శ్రీనివాస్ నూకల అరుణ పీఎస్ లింగం దుడుక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బీబీనగర్

మండల కేంద్రంతో పాటు మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి, జంపల్లి, బట్టుగూడెం, గూడూరు, నేమురి గొముల, జియాపల్లి, తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, గండు వసంత బసవయ్య యాదవ్, గుంటి మీధి అండాలు అశోక్, మూడవత్ వాణి వీరు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సందిగారి బసవయ్య, గడ్డం బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్ భూములను కాపాడాలి

నవతెలంగాణ-భువనగిరి

వక్ఫ్ భూములను కాపాడాలంటూ.. యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ వక్ఫ్ బోర్డ్ సీఈఓ ఎండి ఖాజా మొయినుద్దీన్‌కి వినతి పత్రం అందజేశారు. వక్ఫ్ బోర్డు సీఈఓ మాట్లాడుతూ వక్ఫ్ భూముల జోలికి వస్తే కఠినంగా శిక్షిస్తామని కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి అబ్బాస్ మాట్లాడుతూ వందలాది ఎకరాల వక్ఫ్ భూమి కొంతమంది రాజకీయ పలుకుబడి ధన బలంతో కబ్జాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి జిల్లాలోని భువనగిరి పట్టణం, చౌటుప్పల్, రామన్నపేట, తుమ్మల గూడెం, కొలనుపాక, యాదగిరిగుట్ట, బీబీనగర్, డి నాగారం, ప్రాంతాలలోని వక్ఫ్ భూములను రక్షించాలని సిఈఓకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ వేదిక కన్వీనర్ ఎంఏ ఇక్బాల్, కో కన్వీనర్ శేక్ హమీద్ పాష, ఎస్.కె లతీఫ్, యూసుఫ్ అలీ, ఎండి గౌస్, ఆవాజ్ హైదరాబాద్ పట్టణ నాయకులు ఎస్.కె సత్తార్, పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి



నవతెలంగాణ-మోత్కూర్

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్బిఐ ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చెయ్యాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ(ఎం) మోత్కూరు మండల కమిటీ అధ్వర్యంలో మోత్కూరు ఎస్బిఐ బ్రాంచ్ ముందు నిరసన తెలిపి బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గుండు లక్ష్మి, కొంపల్లి గంగయ్య రాములు, స్వాతి లు పాల్గొన్నారు.

బీసీ కమ్యూనిటీ హాల్‌కు ఎంపీపీ భూమి పూజ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బస్వా పురం గ్రామంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నిధులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సహకారంతో మంగళవారం బీసీ కమ్యూనిటీ హాల్‌కి భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామి యాదవ్ భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తికాగా కమ్యూనిటీ హాల్ మెయింటనెన్స్, ప్రహరీ గోడ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం అధ్యక్షులు రాసాల బాలరాజ్, పెద్దగొల్ల ఎర్రబోయిన బుచ్చయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ట్రావెల్ అలవెన్స్ చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధి కూలీలకు ట్రావెల్స్ అలవెన్స్ చెల్లించాలని టెక్నికల్ అసిస్టెంట్ వైవి రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటిపావుల్ అన్నారు. ఆలేరు మండలంలోని గుండ్లగూడ గ్రామంలో పని ప్రదేశంలో వారు మాట్లాడుతూ ఎండలో పనిచేస్తున్న కూలీలకు టెంటు, నీళ్ల, మంచినీటి సౌకర్యం ఎలాంటిది కూడా లేదని పేర్కొన్నారు. గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరం నుండి పనిచేస్తున్న వాళ్లకు ట్రావెల్స్ అలవెన్స్ ఇవ్వాలని, ప్లే షిఫ్ట్ ప్రతి వారంకోసారి ప్లేస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం శంకర్, చంద్రయ్య, సూర మల్లమ్మ, భారతమ్మ లక్ష్మి, రామ, మల్లమ్మ పాల్గొన్నారు.

రైతు రుణాలు మాఫీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రైతు రుణాలు మాఫీ చేసి కొత్తగా పంట రుణాలు అందేలా చూడాలని, రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకుల కిష్టయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఆయన మాట్లాడారు. గత నెల రోజులుగా ప్రభుత్వం రైతుబంధు వేస్తున్నప్పటికీ, రైతులకు పూర్తిస్థాయిలో అందలేదన్నారు.

నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ధరణి పేరుతో కెసిఆర్ ప్రభుత్వం భారీ భూ కుంభకోణాలకు పాల్పడిందని నచ్చెతే నజరానా లేకపోతే జరిమానా అనే పద్ధతిలో పాలన కొనసాగించిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ సర్వరోగ నివారణ అని ప్రచారం చేసి భూ రికార్డులను రెవిన్యూ వ్యవస్థ అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ధరణిలో ఉన్న లోపంతో ఎంతోమంది పట్టదారులు భూములు కోల్పోయారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో బిఆర్ఎస్ ఉండదన్నారు.ఈ సమావేశంలో.మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, ఉపాధ్యక్షులు ముత్యాల విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీపతి రామ్‌రెడ్డి, నాయకులు వలిగొండ మాధవ్, సామ రామిరెడ్డి, బొంగు జంగయ్య, వెంకటయ్య, రవీందర్ తదితరులున్నారు.

గత పాలనలో గొల్ల కురుమలకు తీవ్ర అన్యాయం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

గత తొమ్మిదినరెండ్ల టీఆర్ఎస్ పాలనలో గొల్ల కురుమలు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 శాతం ఉన్న గొల్ల కురుమలను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గొల్ల కురుమల సమస్యల మీద ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, గొల్ల కురుమలను విద్యాపరంగా, ఉపాధి పరంగా అవకాశాలు కల్పించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా తోడ్పాటు అయ్యేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాటు పాడుతుంది అన్నారు. గొల్ల కురుమలు చట్టసభల్లో ప్రాతినిధ్య వహించాడానికి నాలుగు అసెంబ్లీ స్థానాలు కేటాయించినట్టు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్‌కి రాజ్యసభ సభ్యుడుగా అవకాశం ఇచ్చిందన్నారు. గొల్ల కురుమల కుటుంబాలలోయువతీ, యువకులు డిగ్రీలు పీజీలు పూర్తిచేసి ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వేచి చూస్తున్నరని సీఎం రేవంత్ రెడ్డి, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్పొరేషన్ ఏర్పాటుపై త్వరగా నిర్ణయం తీసుకొని గొల్ల కురుమల జీవితాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అంగన్వాడీ కేంద్రాలలో సీసీకెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడీల సమస్యలపైన రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో ఆహారం దుర్వినియోగం అవుతున్నదని కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారని, అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ విధానాన్ని ఖండించాలని, ప్రభుత్వము ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకునే అలోచన చేయాలన్నారు. అనంతరం అంగనవాడి హెల్పర్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు సప్న సిలువేరు రమా కుమారులు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాల అన్నింటిని అమలు చేయాలని సెంటర్ హద్దెలు అంగన్వాడి టీచర్స్ అకౌంట్లో వేయాలని కొలతలతో సంబంధం లేకుండా మొత్తం చెల్లించాలని, కారుణ్య నియామకాలు అమలు చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో పద్మా రమా , ఉమా, శోభా, సునీత , సరిత, సత్యలక్ష్మి వసంతా, ప్రమీల, సహెదా, శోభా కళ్యాణి, సత్యలక్ష్మి, రాధిక, లక్ష్మీ లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల



నవతెలంగాణ-గుండాల

మండలంలోని బండకొత్తపల్లి, వస్తా కొండూరు,పెద్దపడిశాల, తుర్కలషాపూర్, అంబాల, నూనె గూడెం, సీతారాంపురం, మరిపడిగ, వెల్మజాల, అనంతారం గ్రామాల్లో మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో మారుమూల మండలమైన గుండాల మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. జనగామ జిల్లా నుండి గుండాల మండలానికి మిషన్ భగీరథ నుండి నీరు రావాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుండి రావాల్సిన నీటి కాలువ గడ్డితో పేరుకుపోవటంతో అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేశారు.జామచెట్లబాయి వయా తుర్కల షాపురం మీదుగా దేవర్పుల వరకు,మండల కేంద్రం నుండి గంగాపురం మీదుగా జనగాం రోడ్డు వరకు నిర్మించే పంచాయితీ రాజ్ శాఖ రోడ్లను ఆర్ అండ్ బీ పరిధిలోకి తీసుకోవాలని ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, ఎంపీడీవో దేవిక,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి,మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, రావుల హరితదేవి మాజీ జెడ్పీటీసి కోల్కొండ యాదగిరితో పాటు వివిధ గ్రామాల్లోని ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్, స్వీప్ అవగాహన తదితర కార్యక్రమాలను సమీక్షిస్తూ.. ఓటర్ జాబితాపై విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని జాబితాను రూపొందించాలని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మాన్ పవర్ మేనేజ్మెంట్ సంబంధించి ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్లైన్ నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటన వెలువడిన మొదటి 24, 48, 72 గంటలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. " సి" విజిల్ ద్వారా నిర్ణీత సమయంలో ఫిర్యాదుల పరిష్కారం, బందోబస్తు ప్లాన్, పోలీసు సిబ్బంది రాండమైజేషన్ చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఆలేరు తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్ లు పాల్గొన్నారు.

రఘునాథపురంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను మంగళవారం ప్రారంభించారు. జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ రూ.9 లక్షల రూపాయల నిధులతో నిధులతో పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ రామిన్ల నరేందర్, మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్, టిఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, టిఆర్ఎస్ మండల నాయకులు కటకం వెంకటేష్, నల్ల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బిజెపి కటకం నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, భోగరాజు, కురుమ సంఘం అధ్యక్షుడు బీదన నరేందర్, తుంగ అక్షయ్ కుమార్ తదితరులున్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం మాసుకుంట గ్రామానికి చెందిన దుబ్బాసి విజయ్(32) గత ఫిబ్రవరి 20న తనకి హైదరాబాద్‌లో టెంపరరీ డ్రైవింగ్ ఉన్నదని, తన బైక్ కూడా అక్కడే ఉన్నది అది తీసుకొని మూడు రోజులలో తిరిగి వస్తానని చెప్పి, తన బార్యని ఇంటివద్దనే ఉంచి వెళ్ళినాడాని, మూడు రోజులు ఐనా తన అన్న తిరిగి రాకపోవటంతో, ఫోన్ చేస్తే రెండు రోజుల నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని, అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో ఆరా తీసారు. ఎక్కడా అతని ఆచూకీ దొరక్కపోవడంతో అతని తమ్ముడు దుబ్బాసి అజయ్ కుమార్ మంగళవారం భువనగిరి రూరల్ పోలీసులను సంప్రందించాడు. అతని పిర్యాధు నిమిత్తం మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు భువనగిరి రూరల్ యస్ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి తెలుపు రంగు కలిగి ఎత్తు 5 అడుగుల 7 అంగుళాల ఎత్తు కలిగి ఉన్నాడని, ఇంట్లో నుండి బయటకు వెళ్ళేటపుడు నీలం రంగు జీన్స్ పాంట్, నీలం రంగు గీతల షర్ట్ ధరించాడు. ఇట్టి వ్యక్తి ఆచూకీ వివరాలు ఎవరికైనా తెలిస్తే భువనగిరి రూరల్ యస్ ఐ నెంబర్- 8712662472, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్- 8712662733 గల నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరని కోరారు.

గౌస్‌నగర్‌లో గొర్రెల అపహరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గుర్తు తెలియని వ్యక్తులు గొర్రెలు అపహరించిన ఘటన మండల పరిధిలోని గౌస్ నగర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన విరాల ప్రకారం గౌస్ నగర్ గ్రామానికి చెందిన బోడపాట్ల కృష్ణారెడ్డి తన వ్యవసాయ బాయి వద్ద గొర్రెలను సాకుతున్నాడు. సుమారు 30 వేల రూపాయల విలువగల రెండు పొట్టేళ్లను సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కాగా విషయంపై మంగళవారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు కృష్ణారెడ్డి తెలిపారు.

మామిడి పంటలో సస్యరక్షణపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ-రాజపేట

రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి పంటలో సస్యరక్షణ చర్యలు గురించి శాస్త్రవేత్తలతో శిక్షణ ఇచ్చారు. సేంద్రీయ వ్యవసాయం పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. సేంద్రీయ ఉత్పత్తుల రిజిస్ట్రేషన్ వాటి యొక్క వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి వారి యొక్క సందేహాలని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, రైతులు, ఏఈఓ వినీత, ప్రిణీత, భవ్యత, వ్యవసాయ అధికారిని మాధవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

ఆశాల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



ఆశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్, ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ డీఎంహెచ్‌ఓ కొండల్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రంవెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు వెంకటేశం, ఆశాలు భారతమ్మ, జయమ్మ, సైదమ్మ సునీత, లక్ష్మీ, శ్రీలత, ఎస్.కె సుల్తానా, ఇందిర, విజయలక్ష్మీ, సత్యవతి, లలిత, రమాదేవి, పద్మ, భారతి, పుష్పలత, శ్రీ లత, విమల, శోభ, కె. రేణుక, రజని, సుజాత, జ్యోతి,పద్మ, నాగమణి, సరిత, సరళ, యాదమ్మ దుర్గ, సైదమ్మ,మంజుల,చంద్రకళ, జానకమ్మ, ఆరీఫా పాల్గొన్నారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంటలోని 26వ వార్డు బహర్పేటలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1981లో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయబడ్డ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ప్రజాస్వామ్యం,స మానత్వం, స్త్రీ విముక్తి లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మార్చి 12 నుంచి 19వ తారీకు వరకు సభ్యత్వం క్యాంపియన్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి. ఐద్వా నాయకురాలు బండారు యాదమ్మ బి. భావన, బి.రమ్య, కె.లక్ష్మి, కె.అనిత, బి. లక్ష్మిఎండీ. షభన పాల్గొన్నారు.

పంచాయతీ అధికారులకు పూర్తిగా లేని అధికారం...!

- నిధుల్లేక గ్రామాల్లో ఆగిన పనులు
- అప్పులు చేసి నెట్టుకొస్తున్న కార్యదర్శులు
- డిజిటల్ 'కీ' రాక విడుదల కాని నిధులు
- అభివృద్ధికి జాయింట్ చెక్ పవర్ ఆటంకం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గ్రామపంచాయతీల్లో రోజువారీ నిర్వహించే పనులకు నిధుల సమస్య తలెత్తింది.గ్రామంలో మంచినీరు, విద్యుత్ దీపాలు, ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని సేకరించి డంపింగ్ యార్డ్ లో వేయడం,నీటి సమస్య ఏర్పడితే పరిష్కరించడం వంటి గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు నిధులు లేక నిలిచిపోతున్నాయి. పనులు చేపట్టేందకు జీపీ కార్యదర్శుల వద్ద డబ్బులు లేక సతమతమవుతున్నారు.గతంలో సర్పంచులు ఉన్న సమయంలో ఇలాంటి పనులకు డబ్బులు వెచ్చించి నిధులు రాగానే తీసుకునేవారు.ఆ పరిస్థితి ఇప్పుడు లేకుండా పోయింది.ప్రత్యేకాధికారులు నామమాత్రం కావడంతో జీపీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని చోట్ల అప్పులు తెచ్చి పనులు చేపడుతున్నట్టు కార్యదర్శులు వాపోతున్నారు.

జిల్లా వ్యాప్తంగా 475 గ్రామపంచాయతీలు..

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 475 గ్రామపంచాయతీలున్నాయి.సర్పంచ్ పదవీకాలం పూర్తయి ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన వచ్చింది. జీపి సెక్రెటరీలు, ప్రత్యేకాధికారులకు చెక్ పవర్ ఇచ్చారు. గ్రామపంచాయతీకి 15 ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్, జనరల్ ఫండ్ ఈ మూడు నిధుల ద్వారా నిధులు వస్తాయి. 15 స్టేట్ ఫైనాన్స్ జనాభా ప్రాతిపదికన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ అకౌంట్లో నిధులు జమ చేస్తాయి. గ్రామంలో వసూలైన పన్నులు, ఇతర నిధుల ద్వారా వచ్చే ఆదాయాలు జనరల్ ఫండ్ లో జమ చేసి పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లిస్తారు. గ్రామ పాలనకు 15 ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ నుండి వచ్చే నిధుల ద్వారా గ్రామ సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుంది. 15 ఫైనాన్స్ నిధులు సర్పంచుల పదవీకాలం ముగిసె సమయంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు తీసుకోగా, గత సంవత్సర కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ లో నిధులు జమ చేయలేదు. ప్రస్తుతం పంచాయతీలో స్టేట్ ఫైనాన్స్, 15 ఫైనాన్స్ లలో నిధులు లేక, ఇటు ఇంటి పన్నులు, ఇతర ఆదాయం నుండి వచ్చే ఆదాయాలు జనరల్ ఫండ్ లో సమకూరక పంచాయతీ నిర్వహణ స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులకు భారంగా మారింది.

స్పెషల్ ఆఫీసర్లు నియమించిన వారు వారి విధులు

నిర్వహించుకోవడంతోనే సరిపోతుంది. ఉన్న పంచాయతీ



కార్యదర్శులు గ్రామపంచాయతీలో నిధులు లేక తమ సొంత జీతాలతో ఖర్చు చేస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నారు. గ్రామంలోని నీటి సమస్య మొక్కలకు నీళ్ళు - పోసే వాటర్ మెన్ జీతాలు, విద్యుత్ సమస్య, ట్రాక్టర్ ఇలా చాలావరకు పంచాయతీ కార్యదర్శులు చెల్లించి పంచాయతీ పాలన నిర్వహిస్తున్నారు. దీంతో కార్యదర్శుల కుటుంబ ఖర్చులు భారమై అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఓ పంచాయతీ కార్యదర్శి పంచాయతీలో ఖర్చు చేసిన నిధులు రాకపోవడంతో సొంత జీతాలతో పంచాయతీ సమస్యలు పరిష్కరించి కుటుంబ ఖర్చులకోసం బంగారం తాకట్టు పెట్టుకున్నట్టు సమాచారం.సర్పంచుల పదవీకాలం ముగియకముందే డిజిటల్ కీల సమస్య పరిష్కరించాల్సిన అధికారులు కాలయాపన కారణంగా నిధులు రాక కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ఏది ఏమైనప్పటికీ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనైనా స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదల చేసి పంచాయతీ సమస్యలు పరిష్కరించడంలో నిధుల కొరత లేకుండా చేసి అప్పులు చేసి మరీ గ్రామ సమస్యలు పరిష్కరిస్తున్న కార్యదర్శులకు నిధుల కొరత లేకుండా చూడాలని కార్యదర్శులు కోరుచున్నారు.

పెండింగ్ లో డిజిటల్ 'కీ'...

సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత బిల్లుల మంజూరు కొరకు స్పెషల్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శుల డిజిటల్ కి ద్వారా నిధులు విడుదల చేసుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం డిజిటల్ కీలు పెండింగ్లో ఉన్న కారణంగా నిధులు రాక పంచాయతీ పాలన ఏ విధంగా కొనసాగించాలో తెలియక కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సమస్యలు పరిష్కరించకుంటే అధికారులకు ఒత్తిడి, డబ్బులు లేని కారణంగా ఏ విధంగా పనులు చేయాలో తెలియక అప్పులు చేసి మరి సమస్యలు పరిష్కరిస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి ఆటంకం జాయింట్ చెకపవర్ ఇస్తేనే మేలు..

పంచాయతీల్లో అభివృద్ధి ఇతర కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రతినెలా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అందించే 15 ఫైనాన్స్ కింద ఎస్ఎఫ్ సి, జన రల్ ఫండ్ నిధులను కేటాయిస్తున్నాయి. వీటిని గతం లో సర్పంచులు, ఉపసర్పంచులు వారి చెక్ పవర్ ద్వారా అవసరని బట్టి వినియోగించుకునేవారు. ప్రస్తుతం ఆ చెక్ పవర్ ను ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాల్సి ఉంది. అయితే గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియ మించి నెల పదిహేను రోజులు గడిచినా చెక్ పవర్ ఇవ్వకపోవ డంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు.పీఎఫ్ఎంఎస్ నిధులకు సంబంధించి డిజిటల్ కి కూడా నేటికీ ఇవ్వలేదు.ఒక్కో పంచాయతీల్లో రూ.50వేలకు పైగా ఖర్చు జిల్లాలో 475 గ్రామ పంచాయతీలున్నాయి. ఆయా గ్రామాల్లో ప్రతిరోజూ ట్రాక్టర్ లో డీజిల్ పోయించాల్సి ఉంటుంది. అలాగే పారిశుధ్యం కోసం బ్లీచింగ్ పౌడర్,విద్యుత్ మోటార్ల మరమ్మతు,వీధిలైట్ల ఏర్పాట్లు పనులకు సొంతంగా ఖర్చు చేయాల్సి వస్తోందని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. ఒక్కో గ్రామపంచాయతీలో ఇప్పటికే రూ.50 వేలకు పైగా ఖర్చు చేసినట్లు అధికారులు అంటున్నారు. గత నెలలో 10 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు విజయవంతంగా పూర్తిచేశారు.జిల్లా లోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు గత నెలకు సంబంధించి వేతనాలు మంజూరు కాలేదు అని సమాచారం. అభివృది పనులకు అప్పు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు చెబుతున్నారు. ప్రతినెలా విద్యుత్ బిల్లు, ట్రాక్టర్ కు నెలవారీ రుణాలు, మల్టీపర్పస్ వర్కర్లకు తప్పనిసరి కావడంతో, ప్రస్తుతం ఇవీ త్వరగా చెల్లిం చకుంటే పరిస్థితులు దారుణంగా ఉంటాయని మాజీ సర్పంచులు, పంచాయతీ అధికారులు అంటున్నారు.ప్రభుత్వం, ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రత్యేకాధికారులు, కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్ ను త్వరగా ఇవ్వాలని నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

ఎస్‌టీఓలకు ఉత్తర్వులు అందజేస్తాం

జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి- సురేష్‌కుమార్

గ్రామ పంచాయతీ ప్రత్యే కాధికారులకు,పంచాయతీ కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్నీ జిల్లాలో కొంతమేరకు అందజేశాము.మిగతా గ్రామ పంచాయతీలకు కూడా తగిన చర్యలు తీసుకున్నాం. త్వరలోనే జాయింట్ చెక్ పవర్ నీ కల్పిస్తూ ఎస్టీవోలకు ఉత్తర్వులు జారీ చేస్తాం.గ్రామాల్లో అభివృద్ధి పనులు యధావిధిగా నిర్వహించేలా చూస్తాం.

పొరపాట్లకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లాకేంద్రంలో ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు.పలు పరీక్షాకేంద్రాలకు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్షాకేంద్రానికి వెళ్లి ఆ కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన, గైర్హాజరైన విద్యార్థులు, తదితర విషయాలను పరీక్షకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మున్వర్‌అమీనాతో అడిగి తెలుసుకున్నారు.కాగా ఈ పరీక్షాకేంద్రానికి మొత్తం 363 మంది అభ్యర్థులను కేటాయించగా, మంగళవారం నాటి పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారని, 352 మంది పరీక్షకు హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ కలెక్టర్‌కు వివరించారు.పరీక్షలు సవ్యంగా నడుస్తుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.తక్కిన పరీక్షలు సైతం ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఎంఏ.ఖలీమ్, సాజిద్ మున్సర్, తదితరులు పాల్గొన్నారు.

జీపీకార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండటౌన్



గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని,జిల్లాలో 844 గ్రామపంచాయ తీలలో సుమారు 3200 మంది కార్మికులు వివిధ రకాల పనులు చేస్తున్నారని వీరిలో 90శాతానికి పైగా పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారన్నారు.అధికారులు కార్మికులను పని చేయించే విషయంలో చూపించే శ్రద్ధ కార్మికులకు వేతనాలు ఇప్పించడంలో లేదన్నారు. గ్రామ పంచాయతీలలో అనేక కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్న వీరికి ఇచ్చే వేతనాలు తక్కువే అవి కూడా ఆరేడు నెలలుగా పెండింగ్ లో ఉండడంతో అప్పులు సప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అప్పులు పెరిగిపోవడంతో కొత్తగా అప్పులు దొరకక గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని అందుకే జిల్లా కలెక్టర్ డిపిఓ జోక్యం చేసుకొని కార్మికులకు వేతనాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతకాలం సర్పంచ్ ల పేరుతో కాలం గడిపిన అధికారులు వారు పోయి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన కార్మికుల వేతనాలు ఇవ్వడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు.గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు మూడు నాలుగు రోజుల్లో చెల్లించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.



గర్భంలో చనిపోయిన ఆవుదూడలు

రామన్నపేట: ఆవుల గర్భంలో దూడలు చనిపోయి ఆవులు ఇబ్బంది పడుతున్న తరుణంలో గోపాలమిత్ర కంకల మల్లేశం పశువైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి సూచనలతో తల్లి ఆవులకు ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా చనిపోయిన దూడలను సురక్షితంగా బయటికి తీశారు. దీంతో గ్రామస్తులు వారిని అభినందించారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం ఉదయం పిట్టల అంజయ్య, కనుకుంట్ల నర్సిరెడ్డి వ్యవసాయ బావుల వద్ద రెండు ఆవులు ఈనకుండా ఇబ్బంది పడుతుండడంతో గమనించిన రైతులు వెంటనే స్థానిక గోపాల మిత్ర మల్లేశంకు సమాచారం ఇచ్చారు. దీంతో అతను ఆవుల దూడలు గర్భంలోనే చనిపోయిన విషయము గమనించారు. వెంటనే పశు వైద్యులు డాక్టర్ శ్రీధర్ రెడ్డికి పరిస్థితిని వివరించారు. దీంతో డాక్టర్ సూచనల మేరకు గోపాలమిత్ర మల్లేశం చనిపోయిన రెండు దుడులను తల్లి గర్భం నుండి సురక్షితంగా బయటికి తీసారు. గ్రామానికి చెందిన మరో ఆవు రెండు దూడలకు జన్మనివ్వగా ఒకదూడే చనిపోయి మరొక దూడ ఆరోగ్యంగా ఉందని రైతులు తెలిపారు.



నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి విధులు నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎలక్షన్స్ లో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , లా అండ్ ఆర్డర్, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, సెక్టోరల్ ఆఫీసర్స్‌కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి లోబడి విధులు నిర్వహించాలని అన్నారు. ఆదివోలు మోడల్ కూడా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్స్ వర్ణలబూల్ మ్యాపింగ్,పోలింగ్ విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.షెడ్యూల్స్ రాగానే ఎంసిసి టీమ్స్ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ సి టీమ్స్ అన్ని తమ విధులు నిర్వహించే విధంగా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుబంధంగా పనిచేయకూడదని తెలిపారు .అసెంబ్లీ ఎన్నికలలో జిల్లాకు మంచి పేరు వచ్చిందని, మీ అందరి వల్ల జనవరి 25న గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని, ఇది మీ అందరికీ అంకితం చేస్తున్నానని కలెక్టర్ తెలిపారు. ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి, సి ఎస్ టి లు 24 గంటలు పనిలో ఉండాలని షెడ్యూల్ వచ్చిన వెంటనే ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పోర్టల్లలో ఎలాంటి రాజకీయ, ప్రభుత్వానికి సంబంధించిన వాటిలో ఫోటోలు ఉండకూడదని తీసివేయాలని ప్రైవేటు వ్యక్తుల ఇండ్లపై వాల్ పోస్టర్లు బ్యానర్స్ పూర్తిగా తీసివేయాలని పార్టీలకు సంబంధించిన దిమ్మెలు వాటిపై పెయింట్స్ వేయాలని తెలిపారు. అన్ని టీములు ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ పేరు కొన్నారు సెక్టోల్ ఆఫీసర్స్ ఎన్నికల కమిషన్ పంపించిన బుక్స్ ను చదవాలని తెలిపారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ లాన్ ఆర్డర్ పోలీస్ పర్సనల్స్ సక్రమంగా కుదిరి నిర్వహించాలని సూచించారు.ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి లు ఎలాంటి పక్షపాతం లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గత ఎన్నికలలో జరిగిన తప్పులను సరి చేసుకోవాలని కొన్ని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ఆలస్యంగా ముగిసిందని అట్టి పోలింగ్ కేంద్రాలలో ముందుగానే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, ట్రైనీ ఎస్పీ రాజేష్ మీనా, ఎస్ఎల్ఎంటి లు విప్పర్ల రమేష్, పి వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన టి.ఎస్. ఐ పాస్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఎక్కువగా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో ఎస్సి, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సర్వీస్ సెక్టర్లలో సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విశ్వకర్మ యోజన పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో విశ్వకర్మ యోజన పథకం అమలులో రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ పథకంపై ప్రజల్లో ఎక్కువ అవగాహన కల్పించాలని, ఏ కులస్తులైన చేతివృత్తుల్లో కొనసాగుతున్న వారు అర్హులని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 6109 దరఖాస్తులు అందగా వాటిలో 2808 దరఖాస్తులను పరిశీలన చేసి తదుపరి చర్యలకై పంపించడం జరిగిందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం పై ప్రజల్లో అవగాహన పెంచాలని అనుబంధ శాఖలు ఆదిశగా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జి.ఎం పరిశ్రమల శాఖ టి. సీతారాం, ఎల్ డి ఎం బాపూజీ, ఆర్.టి.ఓ సురేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట



ప్రభుత్వం రామన్నపేటను కరువు మండలంగా ప్రకటించి రైతుల నాదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. మంగళవారం ఎండిపోతున్న వరి పంట చేళ్లను సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించి, అనంతరం స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పంటలు ఎండి పశువులకు గాసంగా మారుతుంటే వ్యవసాయ అధికారులు కనీస క్షేత్రస్థాయి పరిశీలన చేయడంలేదని ఆరోపించారు. దర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వలద్వారా నీరందించి భుగర్భజలం నీటిమట్టం సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, మండల నాయకులు బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే క్రమశిక్షణ, పట్టుదల



నవతెలంగాణ-మోత్కూర్

క్రీడలతోనే క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్షత పెరుగుతుందని మోత్కూర్‌కు చెందిన ఎన్ఆర్ఐ పోచం నారాయణ అన్నారు. ఇటీవల పోచం నారాయణ స్వచ్ఛందంగా నిర్మించిన నియో స్పోర్ట్స్ క్లబ్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ (డబుల్స్), క్రికెట్ క్రీడోత్సవాల విజేతలకు సోమవారం రాత్రి బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు. మోత్కూరు ప్రాంతంలో ఉన్న యువతకు క్రీడల పట్ల, వ్యాయామం పట్ల అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతోనే తను స్వచ్ఛందంగా నియో స్పోర్ట్స్ క్లబ్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడోత్సవాలు విజయవంతమైనటు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక స్టేషన్ ఎస్ఐ సాయి దీపక్, నియో స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు బాదె లక్ష్మణ్ వర్మ, వాసం వాసు, బద్దం నాగార్జున్ రెడ్డి, పురుగుల శీను, నరేందర్ రెడ్డి, శివ,కూరెళ్ళ ఇంద్రశేఖర్, కోల శివకుమార్, చెడిపెల్లి ఆదిత్య, కూరెళ్ల రమేష్, కాషమేని రవికుమార్, మొరిగాల శీను, వాడకాల బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆచరణలో మహిళా సాధికారత చూపించాలి

నవతెలంగాణ-నకిరేకల్



ఆచరణలో మహిళా సాధికారిక చూపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహిళా కన్వీనర్ చింతమల్ల వరలక్ష్మి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, నోముల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుందరితో పాటు పలువురు మహిళా నాయకులు కోరారు. మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా సమానత్వంతో కూడిన మహిళా సాధికారత అనే అంశంపై మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశంలో స్త్రీలకు అన్నింటా సమాన అవకాశాలను ఆశిస్తున్న కూడా అమలుకు నోచుకోవడం లేదన్నారు.ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయిన కూడా మహిళలోపం కలలు కన్నా స్వేచ్ఛ భారతం నేటికీ ఆవిష్కృతం కాలేదన్నారు దేశీయంగా రాజ్యమేలుతున్న పితృసామిక సంస్కృతి సామాజిక సమగ్ర బుద్ధి సాధనకు కీలకమైన రాజకీయ అధికారస్థానాల్లోకి స్త్రీలను ఎదగనివ్వడం లేదన్నారు.లింగపరమైన దుర్విక్షనలకు అడ్డుకట్ట వేస్తూ స్త్రీలకు సమాన అవకాశాలు కల్పనకు ప్రభుత్వాలు కంకణబద్ధులు కావాలన్నారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్, మండల మహిళా కన్వీనర్ ఎ.సైదమ్మ, మహిళా నాయకురాలు పద్మలత, సరిత, జ్యోతి, సౌజాత, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పి.తిరుమలయ్య, బి.వేణుగోపాల్, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో పద్మావతి, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో పద్మావతి, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని అఖిల పక్ష కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. ఆలేర్ పట్టణంలో మంగళవారం అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సరైన రైళ్ల వసతి లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 2019లో, 2021లో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నిలయం వద్ద వినతి పత్రాలు అందజేశామని గుర్తు చేశారు. ఆలేరులో ఐదు ఎక్స్‌ప్రెస్ రైలు హాల్టింగ్ కావాలని కోరామని జనరల్ మేనేజర్ స్పందించి మచిలీపట్నం, పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైలు ఆలేరులో ఆల్టింగ్ ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఆచరణలో అమలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చొక్కా వెంకటేష్, మొరిగాడి చంద్ర శేఖర్, సలీం, సహదేవ్, అడవయ్య , కే ఉప్పలయ్య ,సముద్రాల సత్యం, బాంబే రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్కోకి ఆర్‌జీబీ సభ్యునిగా కొత్త రఘుపతి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఇఫ్కోకి ఆర్‌జీబీ సభ్యునిగా మండలపరిధిలోని చిమిరియాల సొసైటీ చైర్మెన్ కొత్త రఘుపతి మంగళవారం హైదరాబాదులోని ఇఫ్కో ప్రధాన కార్యాలయంలో ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఇఫ్కో ఎన్నికల అధికారి రాజగోపాలచారి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా 14 ఓటర్లకు కాను ఎనిమిది ఓట్లు రావడంతో కొత్త రఘుపతి ఇఫ్కోఆర్‌జీబీ సభ్యునిగా కొత్తా రఘుపతి ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కి, ముత్తవరపు పాండురంగారావుకి ,వంగవీటి రామారావుకి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లు దేగ బాబు, జొన్నలగడ్డ హనుమయ్య, నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, బుర్ర వెంకటేశ్వరరావు, బజ్జూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో జాతీయ స్థాయి కీర్తి కార్యక్రమం

కోదాడరూరల్: జాతీయస్థాయి కీర్తి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కొమరబండ గ్రామం తేజ విద్యాలయం పాఠశాలలో కాబట్టి క్రీడాకారుల ఎంపిక మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర యువజన , క్రీడల మంత్రిత్వ శాఖ భారత క్రీడా సాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కీర్తి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం బెంగుళూరు రీజియన్ లో మ్మొదటగా తెలంగాణ రాష్ట్రం కోదాడ తేజ విద్యాలయ పాఠశాలలో ప్రారంభమైందన్నారు.ఇది రేపు కూడా కొనసాగుతుందన్నారు.విద్ధ పాఠశాలల నుంచి మ్మొత్తం (206) మంది చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. పాఠశాల స్థాయిలో క్రీడల్లో బాగా రాణించే విద్యార్థులను ఎంపిక చేయడమే కీర్తి కార్యక్రమ లక్ష్యం . చిన్నారులలో ఉన్న శారీరక ధృఢత్వం , వేగం , ఆటలో కచ్చితత్వం , ప్రతిభా మెళుకువలు ఆధారంగా ఎంపిక ఉంటుంది. మొత్తం (14) అంశాల ఆధారంగా విద్యార్థులకు పాయింట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.కబడ్డీ , వాలీబాల్ , ఖో-ఖో , పుట్ బాల్ లాంటి వివిధ ఆటలను కీర్తి కార్యక్రమం ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.కోదాడలో కబడ్డీ క్రీడాకారుల కోసం ఈ ఎంపికను ప్రారంభించారన్నారు.మార్చి 12 ,13 తేదిలలో తేజ విద్యాలయలో సాయి కి చెందిన రాష్ట్ర స్థాయి కబడ్డీ కోచ్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరుగుతుంది. ఆసక్తి ఉన్న చిన్నారులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, సాయి కబడ్డీ కోచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని పలు పాఠశాలలను మంగళవారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పొనుకోటి అంజన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్న బాలల హక్కుల కమిషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా విద్య, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తదితర సదుపాయాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. టెన్త్ పరీక్షల నేపథ్యంలోస్పెషల్ క్లాస్ నిర్వహిస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఒక లక్ష్యంతో చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి తమ ఊరికి, కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసు కురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలుఅభివృద్ధి పనులకు ఎంపీపీ శంకుస్థాపన

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలో రూ.24 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19 లక్షల కేంద్రం నిధులతో, బుగ్గబాయ్‌గూడెం గ్రామంలో ఐదు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోటే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి ,ఏ ఈ జగన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని నల్లగొండ ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కవాతు క్లాక్ టవర్,వీటీకాలనీ హనుమాన్ టెంపుల్,యల్.వి కుమార్ పెట్రోల్ బంక్, శివాజీనగర్,చందమామ టవర్స్,రామగిరి మీదిగా క్లాక్ టవర్ వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని, భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరామిరెడ్డి, వన్ టౌన్, టూటౌన్, సీఐలు గంగాని సత్యనారాయణ, డానియల్, కరుణాకర్ టూ టౌన్ ఎస్ఐలు నాగరాజు, సురేష్, వన్ టౌన్ ఎస్ఐలు శంకర్, సందీప్‌రెడ్డి, కేంద్ర సాయుధ బలగాలు, లోకల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను 13 లోగా అందజేయాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాపై వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్‌ను ముందే గుర్తించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ సక్రమ నిర్వహణకు సరైన ప్రణాళిక ముందు నుంచి సిద్ధం చేసుకోవాలని, ఈ విషయంలో తప్పులు చేయవద్దని సూచించారు. పోలింగ్ రోజు రికార్డింగ్ కోసం సరైన వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతేకాక ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో బాగంగా అవసరమైన వీడియో సర్వేలెన్సు, వీడియో వీక్షణ తదితర పనుల కోసం అవసరమైన కెమెరాలను ముందే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి ఎన్నికల సంఘానికి పంపించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాలను బాగా తీర్చిదిద్దారని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సైతం మంచి మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్ఓ కార్యాలయంతో పాటు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో కమ్యూనికేషన్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఈనెల 13 లోగా పంపించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డేటా అప్డేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీఈఓ లోకేష్,సర్ఫరాజ్‌అహ్మద్, కలెక్టర్ దాసరి హరిచందన తోపాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డీఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,ఆర్డీవోలు రవికుమార్, చెన్నయ్య, రాములు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఎండిన పంటలను అంచనా వేసి ఎకరానికి ముప్పై వేల రూపాయల నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలలో రైతులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహశీల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోతిగూడెం, అంతమ్మగూడెం, జుబ్లక్ పల్లి గ్రామాలకు సంబంధించిన 80 మందికి పైగా రైతులది 300 పైగా ఎకరాలు వరిసాగు మొత్తం కూడా నీరు లేక ఎండిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, దోతిగూడెం సిపిఎం శాఖ కార్యదర్శి ముద్దం సత్తయ్య, రైతులు గుర్రం రామచంద్రారెడ్డి, ముత్తం సత్తయ్య గజ్జి లింగస్వామి, గజ్జి రాజు, ముద్దం మల్లయ్య, ముద్ద జంగయ్య, ముద్దం బాలయ్యసామల నర్సిరెడ్డి, దుర్గం వీర మల్లేశ, దుర్గం కృష్ణ, కర్రోళ్ల మల్లేశ పాల్గొన్నారు.

రాజపేట:వర్షా బావ పరిస్థితి వలన పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్ట పోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. మంగళవారం రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ నరసింహులు



మాట్లాడుతూ చేతికొచ్చే టైంలో పైరుకు నీరు లేక పంటలు ఎండిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వరి పంటకు ఏకారానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, బాబ్బురి శ్రీనివాస్, కటికల రాంచందర్ పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పట్టణ కేంద్రాలలో పేదలను ఆదుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి పేద వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.పట్టణ ప్రాంతంలో అనేకమంది పేద ప్రజలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.గతంలో వామపక్షాలు అధికారంలో ఉన్న త్రిపుర, ప్రస్తుతం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రాలలో పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఉపాధి కూలీలు చేస్తున్న పనిని పర్యవేక్షించేందుకు డ్రోన్ కెమెరాలు ఉపయోగిస్తామని చెప్పడం సెల్ టవర్ లేని ప్రాంతాల నుంచి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని చెప్పడం అలాగే ఆన్లైన్,ఆధార్ లింకు లాంటి మెలిక పెట్టడం వల్ల ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మఠంపల్లి మండలంలో 2700 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 30 మంది కి మాత్రమే పోడు పట్టాలు ఇచ్చారని అన్నారు. మిగిలిన పోడు భూముల రైతులకు భూమి హక్కు పత్రాలు ఇప్పించడంలో తాత్సారం చేస్తున్నారని, వాస్తవ సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పదకొండు లక్షల 50 వేల మంది రైతులు హక్కు పత్రాల కొరకు ఎదురు చూస్తుంటే కేవలం కొన్ని వందల మందికి మాత్రమే గత ప్రభుత్వం కంటిచూపు చర్య లాగా హక్కు పత్రాలు ఇచ్చారని విమర్శించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అభివృద్ధి పేరుతో ప్రతి ఏటా నిధులు కోత విధించడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వల్ల చేతినిండా పని లేక వ్యవసాయకార్మికులు వలసలు పోయే దుస్థితి దాపురించిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల జీవన విధానం పై సమగ్ర సర్వే నిర్వహించి వారిజీవిత భద్రత కొరకు, తగు చర్యలు చేపట్టాలని కోరారు , వ్యవసాయ కార్మిక కుటుంబాల వారికి ఉచిత విద్య,ఉచిత వైద్యం అందించాలని,వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు, ఆరె రామకృష్ణారెడ్డి, బానోతు బాలునాయక్, హర్యానాయక్, వెంకన్న, శ్రీను, భిక్షం, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిధులతో బోర్ ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండల పరిధిలోని రెడ్డి నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే నిధులతో బోరు వేయించి, మోటార్ ఇప్పించారు. ఈ సందర్భంగా గ్రామ వాసులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య రఘునాయక్, భూక్యా రమేష్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు), భూక్యా సక్రు నాయక్, కునుసోత్ బాలు నాయక్, భూక్యా శ్రీను, ఇస్లావత్ నరేష్, భూక్యా విజయ్, కునుసోత్ లింగలు పాల్గొన్నారు.

'డబుల్'ప్రవేశం ఎప్పుడో.....?

- గృహప్రవేశానికి అర్హుల ఎదురుచూపు
- సార్లూ.....ఇళ్లను పంచరూ..

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 126 ఇల్లులు మంజూరు అవగా వాటి నిర్మాణానికి 2016లో నాటి మంత్రి జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేసి నిర్మాణం చేపట్టారు. వీటి నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా పంపిణీకి మాత్రం నోచుకోవడం లేదు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఎంపిక చేస్తారో, ఎంపిక చేసిన వారికి ఎప్పుడు కేటాయిస్తారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారు. అయితే వాటి కేటాయింపు కోసం గ్రామప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, 100 ఇండ్లకు అర్హులను అధికారులు, ప్రజాప్రతినిధులు లాటరీ ద్వారా ఎంపిక చేశారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో వీటి పంపిణీకి నోచుకోలేదు. ఆరు నెలలు గడిచిన నేటికి ఇండ్ల రిపేర్లు జరగలేదు, అర్హులకు కేటాయింపు జరగడం లేదు. లాటరిలో ఇండ్లకు ఎంపికైన అర్హులు ఎప్పుడు తమకు ఇండ్లను కేటాయిస్తారని ఎదురుచూస్తున్నారు. దీంతో సంవత్సరాల క్రితం నిర్మించిన ఇల్లులు నేటికీ నిరుపయోగంగా ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్ల పంపిణీలు చర్యలు చేపడుతుందో లేదోనని పలువురు వాపోతున్నారు. ఇళ్లకు అర్హత సాధించిన వారు ఈ ప్రభుత్వమైనా తమకు న్యాయం చేస్తుందని ఆశతో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడిచిన ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులు కానీ ఎవరు పట్టించుకోకపోవడంతో అసహనానికి గురవుతున్నారు. ఇల్లు ఎప్పుడు ఇస్తారని కళ్ళు కాయలు కాచేలా ఎంపికైన లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. మిగిలిన 26 ఇండ్లకు కూడా లబ్దిదారులను ఎంపిక చేసి వాటిని పంపిణీ చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నా పెడచెవిన పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని అర్హులకు పంపిణీ చేస్తే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.

15న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

మార్చి 15న శుక్రవారం ఉదయం 10 గంటలకు సీపీఐ(ఎం) జిల్లాస్థాయి సమావేశం భువనగిరిలోని శ్రీ సాయి శ్రీనివాస దివ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ పరిణామాలు పార్లమెంట్ ఎన్నికలపై కర్తవ్యాలు సమావేశంలో రూపొందించబడతాయన్నారు. ఈ సమావేశాలకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డిని పాల్గొంటారని తెలిపారు. గ్రామశాఖ కార్యదర్శులు, పార్టీ మండల, జిల్లా కమిటి సభ్యులు ప్రజా సంఘాల మండల బాధ్యులు, జిల్లా ఎఫ్.సి. సభ్యులు ప్రజా ప్రతినిధులంతా హాజరు కావాలని కోరారు.

గొలుసు దొంగ అరెస్టు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఇటీవలే నారాయణపురం మండలం కోతులాపురం గ్రామానికి చెందిన పొట్ట వెంకటేష్ 2 తులాల బంగారు గొలుసును చౌటుప్పల్ బస్టాండ్ వద్ద గురువారం రాత్రి 8:30 గంటల సమయంలో రోడ్డు దాటుతూ ఉండగా.. వెనుకనుండి హర్యావత్ వెంకన్న లాక్కొని వెళ్ళిపోయాడు. నిందితుడు హర్యావత్ వెంకన్నను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి నల్గొండ జిల్లా జైలుకు తరలించారని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెల్మ అశోక్ రెడ్డి తెలిపారు. నిందితుని వద్ద 2 తులాల బంగారు గొలుసును స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.

లక్ష్మీనరసింహ స్వామికి పోచంపల్లి చేనేత పట్టు వస్త్రాలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా జరగనున్న యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరగనున్న స్వామి వారి అమ్మవార్ల కల్యాణోత్సవానికి భూదాన్ పోచంపల్లి చేనేత పట్టు వస్త్రాలను స్వామివారికి అందజేశారు. పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా స్థానికచేనేత కార్మికుడైన మేకల రామకృష్ణ అమ్మవారికి పట్టు చీర, స్వామివారికి పట్టు వస్త్రాలను నేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, జిల్లాకాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మార్కండేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, టై అండ్ డై అధ్యక్షుడు, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు అయిన భారత లవకుమార్, చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీను, ఏకేఎల్‌బి కాంప్లెక్స్ అధ్యక్షుడు కస్తూరి సుదర్శన్, కార్మన్ బ్యాంక్ చైర్మన్ కె.వి.బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు విముక్తి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు విముక్తి కలుగుతుందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. బుధవారం మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన సిపిఐ(ఎంఎల్) ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విక్రమ్ 31వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ఈ సభకు ఆ పార్టీ చౌటుప్పల్ డివిజన్ నాయకులు గుదే అచ్చయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కొర్ర మంగ్లా, దోటీ బిక్షం, గుదే రవీందర్ మానుపాటి యాదయ్య గండికోట సత్తయ్య, గుదే సత్తెమ్మ, గండికోట లక్ష్మి, కొర్ర బుజ్జి, దాసరి పెద్దులు, దాసరి అంతమ్మ, దుబ్బాక పెంటయ్య, పగిల్ల నర్సింహా, కుమ్మరి బచ్చయ్య, కొర్ర రాము, కొసనం నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-కేతేపల్లి

గ్రామాలలో మౌలిక వస్తువుల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతెపల్లి మండలంలోని కేతపల్లి ఇనుపాముల, కొర్లపాడు, కొప్పోలు, కాసనగోడు, గుడివాడ గ్రామాలలో సీసీరోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల్లోనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారెంటీలను అమలు చేసి నిరూపించామని చెప్పారు. త్వరలో ఆరవ గ్యారంటీని కూడా అమలు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు,ఎంపీటీసీ బొజ్జ సుందర్, పసునూరి ఇందిరా, ఎడ్ల సంధ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గుత్తా మాధవరెడ్డి, బత్తుల దయాకర్‌రెడ్డి, వెంబడి చిరంజీవి, ఎడ్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాళీస్థలాలను అమ్మడం కొనడం నేరం

హుజూర్‌నగర్:ప్రభుత్వ భూములను అమ్మడం, కొనడం నేరమని తహసీల్దార్ నాగార్జునరెడ్డి అన్నారు.పట్టణపరిధిలోని రామస్వామి గట్టు వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయం పక్కన ఖాళీ స్థలాన్ని కొందరు దళారులు, అమాయకులను ఆసరాగా చేసుకుని ఆ ప్రాంతంలో గతంలో చేసిన ప్లాట్లు విక్రయిస్తున్నారని తెలిసిందన్నారు.ఆ విధంగా అమ్మటం, కొనటం నేరమన్నారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా కట్టడాలు చేసిన అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందన్నారు.ఎవరైనా దళారులు ఆ భూములను అమ్మటానికి ప్రయత్నిస్తే తహసల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు.ఇదేప్రాంతంలో నాలుగెకరాల భూమిని నూతన కోర్టు భవనానికి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన సొత్తోజు రజినీకాంత్ గత సంవత్సరం నవంబర్‌లో ఆర్థికంగా ఇబ్బందులు తాళలేక మరణించడంతో తోటి స్నేహితులు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు అండగా నిలబడుతూ తమవంతుగా రూ.55 వేలు ఆర్థిక సహాయం ఆన్లైన్ ద్వారా అందజేశారు. డబ్బులను మృతుడి కూతురు పేరు మీద, సుకన్య సమృద్ధి యోజన అకౌంట్‌లో జమచేసి స్నేహానికి ఉన్న విలువను చాటుకున్నారు. అకౌంట్‌లో జమచేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన డిగ్రీ స్నేహితులు ప్రసాద్ ,బాలకృష్ణ ,కిషోర్, కమలాకర్ రెడ్డి, రజినీకాంత్ కుటుంబసభ్యులకు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ పరీక్షల్లో 6గురు విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మంగళవారం జరిగిన పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు గైరాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 125 మంది విద్యార్థులకు గాను 122 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ పేర్కొన్నారు.అదేవిధంగా మండల పరిధిలోని చిన్ననారాయణపురం గురుకుల కళాశాలలో1 38 మంది విద్యార్థులకుగాను 135 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమ పేర్కొన్నారు.

గ్యారంటీల దరఖాస్తులు గ్రామాలలోనే ఇచ్చే వెసులుబాటు కల్పించాలి

- సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న

నవతెలంగాణ-నల్గొండకలెక్టర్

6 గ్యారంటీలు అమలుకు ఆయా గ్రామాల ప్రజలు గ్రామపంచాయతీలోనే తమ దరఖాస్తులు ఇచ్చే వెసులుబాటు కల్పించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండవెంకన్న, బొల్లు రవీంద్రకుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నల్లగొండ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గృహ జ్యోతి, మహాలక్ష్మి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తదితర 6 గ్యారంటీల పథకానికి ఎవరికైతే రాని వారు ఉన్నారో వారికి ఆయా గ్రామాలలోనే గ్రామపంచాయతీలో కార్యదర్శులకు దరఖాస్తులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. ఎండాకాలం కావడం వలన ప్రజలు ఆయా గ్రామాల నుండి నల్లగొండ మండల కార్యాలయంలోకి వచ్చి తమ సమయాన్ని వెచ్చించి, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరేపల్లి నరేష్, లింగయ్య, మల్లయ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కు కౌన్సిలర్ రాజీనామా

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటి లోని 10వ వార్డు కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్ మంగళవారం టీఆర్ఎస్‌కి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.వార్డు ప్రజలు, నాయకులు, యూత్ సభ్యులతో చర్చించి త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి

నవతెలంగాన-చిట్యాలటౌన్

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి అన్నారు.చిట్యాల పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు పరీక్షాఫ్యాడ్లు, భవిష్యత్ ప్రణాళిక పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడల చిన్న మల్లయ్య యాదవ్ కౌన్సిలర్లు కోనేటి కృష్ణ,రేమడాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాచకొండ శంకర్‌గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసినివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.దహనసంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రంగు వీరయ్య, సైదులు, వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్, శివశంకర్, తిరుమలేష్, రాజేష్, నరేష్ యాదగిరి, వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

వివక్ష లేని సమాజం కోసం కృషి చేయాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఆడ, మగ వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాధిత్య భవన్‌లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఒకవైపు ఇంటి పని చేస్తూనే ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి ఆదాయాన్ని కురుస్తున్నారని అన్నారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకువచ్చేందుకు ముందుగా ప్రతి మహిళ తన ఇంటి నుండే ప్రారంభించాలని, పిల్లలను పెంచడంలో వ్యత్యాసాన్ని చూపించవద్దన్నారు. ఆడైనా, మగైనా ఒకటేనని, అప్పుడు మాత్రమే సమాజం మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సక్కుబాయి, వివిధ అధికారులతో పాటు, మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూములు కౌలు వేలం

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఆమనగల్ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ భూముల కౌలు వేలం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన సుమారు 37 ఎకరాల్లో కౌలు వేలం నిర్వహించారు. 33 ఎకరాలకు కౌలు వేలం పూర్తయింది. 33 ఎకరాలను స్థానిక రైతులు రూ. 3 లక్షల 60 వేలకు వేలం నిర్వహించారు. మిగిలిన భూములకు త్వరలో వేల నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. కొబ్బరికాయల వేలం సైతం కొన్ని కారణాలవల్ల వాయిదా పడినట్లు

గోబ్యాక్.. గోబ్యాక్..

కాంగ్రెస్‌లో వలసలను నివారించండి

మిర్యాలగూడలో వెలసిన ఫ్లెక్సీలు

వలసలకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీలోకి వరుసలను నివారించాలని పాత కాంగ్రెస్ నాయకులను తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దని వెలిసిన ఫ్లెక్సీలు పట్టణంలో చర్చకు దారితీసాయి. అధికారం కోసం పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయిన కొందరు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాలని పావులు కలుపుతున్నారని వారిని పార్టీలోకి చేసుకోవద్దని వినూత్న రీతిలో ఫ్లెక్సీలతో నిరసనలు కాగా.. గో బ్యాక్.. గో బ్యాక్... గుంట నక్కల పట్ల జాగ్రత్త అనే పదాలతో తయారు చేసిన ఫ్లెక్సీ పలువురికి చర్చించనియంగా మారింది. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి పదవులు పొంది తమ స్వార్థం కోసం వాటికి ద్రోహం చేసి ఇతర పార్టీలకు వలస వెళ్లారని, ఇప్పుడు అధికారం కోల్పోయాక మళ్ళీ అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని వారి చేరికలను నిలిపివేయాలని ఉద్దేశించి ఈ ఫ్లెక్సీలలో ఉన్నది. ఇటీవల కాలంలో ఓ ప్రజాప్రతినిది తో పాటు మరి కొంతమంది వార్డు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జోరుగా సాగటంతో ఇప్పుడు ఈ ఫ్లెక్సీలు, ఆమరణ నిరాహార దీక్షతో చేరికలపై రాజకీయ వేడి పుట్టిస్తుంది. వలసలను ప్రోత్సహించి కష్టకాలంలో పార్టీని నమ్ముకొని ఉన్న కాంగ్రెస్ నాయకులను మోసం చేయొద్దని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. మిర్యాలగూడ లో జరిగిన నిరసన కార్యక్రమం పై మాజీ మంత్రి స్పందించారని ఎలాంటి ఆందోళనలు చేయవద్దని, కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తామని, పార్టీలో ఇతర పార్టీల వారిని తీసుకోబోమని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ మంగళవారం వెలసిన ఫ్లెక్సీలు పట్టణ ప్రజలకు చర్చనీయంగా మారాయి.

పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలని పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని జిల్లా ఎస్పీ చందన దీప్తి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ముగ్గురు కానిస్టేబుళ్ల కు హెడ్ కానిస్టేబుళ్లు గా పదోన్నతి పొందిన సందర్భంగా ఎస్పీ పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని సూచించారు. పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరైన న్యాయం జరిగే విధంగా పనిచేయాలన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా...

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.హెచ్.టి.యు విభాగంలో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ నజీర్ సతీమణి సనా సమ్రీన్‌కి రెండు లక్షల రూపాయలను ఎస్పీ చందనా దీప్తి అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలంలో అక్రమ డిప్యూటేషన్ల రద్దు చేయాలని, సమయం కాక ముందే తిమ్మాపురం, పుట్టలగడ్డ ప్రభుత్వ పాఠశాలకు తాళ్ళం వేసిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలో కోన్ని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య ఇద్దరు మాత్రమే వున్నా కావాలని ఇద్దరు ఉపాధ్యాయులుఇక్కడ షిఫ్ట్‌ల వారిగా ఉపాధ్యాయులు స్కూల్‌కి రావడం జరుగుతుందన్నారు. పెద్ద తండ ప్రాథమిక పాఠశాల లో ఇద్దరు విద్యార్థులు వున్నా ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల వెంకట్ రెడ్డి వారంలో ఒక రోజు వచ్చి సంతకాలు పెట్టుకోని పోవడం జరుగుతుందని, ఇంద్ర నగర్ తండాలో 8మంది విద్యార్థులు ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు ఇక్కడకే డిప్యూటేషన్ పై వచ్చిన బషిర్ ఉపాధ్యాయుడు నన్ను ఎంఇఓ పంపించారు.. డి ఈఓకు, కలెక్టర్ కాకుంటే ఆర్ జె డి కి చెప్పుకోండి అంటు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే చర్యలు తీసుకున్నారని మళ్ళీ ఇప్పుడు ఉపాధ్యాయులు పిల్లలు లేని స్కూల్ లోకి వచ్చారని ఆరోపించారు. విద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఇలాంటి అక్రమ డిప్యూటేషన్ వేయడం సరైనద కాదన్నారు. తిమ్మాపురం, పుట్టల గడ్డ ప్రభుత్వ పాఠశాల లో, మధ్యాహ్నం 3గంటలకే పాఠశాల కు తాళ్ళం వేసిన వెళ్ళి పోయిన ప్రధానోపాధ్యాయులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్, నుమాన్, అఖిల్, నగేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ ఫెడరేషన్ కులాల సమితినల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షుడు తంగేళ్ల పిచ్చుమ్ రాజు తెలిపారు. సోమవారం మిర్యాలగూడలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఫెడరేషన్ కులా సంఘాలన్నీ ఐక్యంగా ముందుకు సాగుదామని ఆయన పేర్కొన్నారు. నాటి ప్రభుత్వంలో బీసీ ఫెడరేషన్ కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఫెడరేషన్ కులాలకు తగిన న్యాయం చేస్తారని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినందున అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బీసీ ఫెడరేషన్ కులాల సమితి పూర్తి మద్దతు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత రాబోయే పార్లమెంటు ఎన్నికలలో రేవంత్ రెడ్డి పై పూర్తి నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి సంగం మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు.

'బీఆర్ఎస్ ఖాళీ అనటం కరెక్ట్ కాదు'

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ పార్టీకి కితాబు పలికేలా మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రెస్ మీట్ లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయం అనడం సమంజసం కాదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అబద్ధపు మాటలు మాట్లాడుతూ టిడిపి నాయకులు రాష్ట్రంలో పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు.కేసిఆర్ నాయకత్వంలో కేసీఆర్ సంకల్ప శక్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న విషయాన్ని టిడిపి నాయకులకు గుర్తు చేసుకోవాలన్నారు.రాష్ట్రాన్ని సాధించిన పార్టీనే ఖాళీ అవుతుందని అని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని వెలమ గూడెం స్కూల్ కాంప్లెక్స్ పరిది లోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గవ్వ హిమావంత్ రెడ్డి, వసంత కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్వయం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కలెక్టర్‌గా అటికంవాసంతి, డీఈఓగా అటికం చామంతి,ఎంఈఓ దుగ్యాల వెన్నెల, ప్రదానోపాధ్యాయులుగా ఆవుల శైలజ, ఉపాధ్యాయులుగా కత్తి విజితా రెడ్డి, పిట్టల జ్యోస్నా, ఆవుల నాగరాజు, సల్లా శివ, అటికం భాను, స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ఒక్క రోజు ఉపాధ్యాయులు తమ విధులు నిర్వహించారు. ఈసందర్భంగా విధ్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో తమ తమ అనుభవాలను విద్యార్థులతో, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, సీఆర్పీ పల్లె బోయిన శంకర, ఉపాధ్యాయులు వసంత, లక్ష్మి, అంగన్వాడీ టీచర్ గాలి మంగమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా రమాదేవి

నవతెలంగాణ-మర్రిగూడ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం నల్లగొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తమ అంగన్వాడి టీచర్ ప్రతిభా పురస్కారాలలో చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రంలోని మర్రిగూడ-3 అంగన్వాడి సెంటర్ అంగన్వాడీ టీచర్ రమాదేవి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయ్యారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల చేతుల మీదుగా ఆమె ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య కుమారి పాల్గొన్నారు.

అన్నదాతల ఆక్రందన...!

- పాల్తీ తండాలో 100 ఎకరాలకు పైగా ఎండిన పంట పొలాలు
- పంటలపై ఆశలు వదులుకొని పశువులను మేపుతున్న రైతులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పలు గ్రామాల్లో ఏఎంఆర్పీ డిస్ట్రిబ్యూటరీ కాలువల ఆయకట్టు కింద రైతులు వేసిన వరి పంట చేతికి వచ్చేసరికి నీరు అందక ఎండిపోయాయి.బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయేసరికి రైతులు చేసేదేమీలేక పంటపై ఆశలు వదులుకొని పశువులను మేపుతున్నారు.సాగర్ నుండి ఒక తడి నీరు విడుదల చేస్తే కొంత మేరకు పంటలను కాపాడే అవకాశం ఉంటుందని,ఒక పది రోజులు నీళ్ళు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే మినప, వేరుశనగ ఈ ఏడాది రైతులకు నష్టాలను మిగిల్చింది. కష్టపడి సాగు చేసినా కాలం కలిసి రాలేదు.పెద్దవూర మండలం సుద్దబావి తండాలో కాపులేని మినప చేనులో పశువులను వదిలేసి మేపుతున్నారు.

మండలం లోని పాల్తీ తండాలో దాదావు, 40 మంది రైతులకు సంబంధించిన ఎకరం, అరేకరం సాగుచేసిన దాదాపు 50 ఎకరాలలో వరిపంట ఎండిపోయింది. దాంతో పశువును మేపు టున్నారు.మండలం రబీ లో వరి సుమారు 21 వేల ఎకరాలులో వరి సాగు చేశారు. గ్రామంలో పాల్తీ బాబురావు 2ఎకరాలు, పాల్తీ రవి, 2 ఎకరాలు, పాల్తీ రఘు 2 ఎకరాలు, పాల్తీ బాజ్యా 2ఎకరాలు, పాల్తీ మంగ్ల ఎకరం, పాల్తీ శంకర్ ఎకరం, పాల్తీ రాందాసు ఎకరం, పాల్తీ రఘురాం ఎకరం, వీరు గాక ఇంకా 50 మంది రైతులు ఎకరం, రెండు ఎకరాలు, అరెకరం సాగుచేసిన రైతులు కళ్ల ముందే వేసిన పంట పొలాలు ఎండిపోయాయి..పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది.పొలంలో పశువులను విడిచిపెట్టి మేపు టున్నారు. మినప, వేరు శనగ వంటి పంట ఈ ఏడాది రైతులకు నష్టాలను మిగిల్చింది. కష్టపడి సాగు చేసినా కాలం కలిసి రాలేదు. ఫలితంగా కాపులేని చేనులో పశువులను వదలాల్సిన దుస్థితి నెలకొంది. ఖరీఫ్ వరి సాగు అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఆయా పొలాల్లో మినప , జనుము పంటను వేశారు. సుమారు ఐదు వందల హెక్టార్లలో సాగు చేపట్టారు. అయితే ఈ ఏడాది కాపు సరిగా లేకపోవడంతో అంతా దిగులు చెందుతున్నారు. పాల్తీ తండా, పర్వేదుల, చలకుర్తి, పెద్దవూర, తుంగతుర్తి, బట్టుగూడెం,పోతునూరు, పినవూర, ఉట్లపల్లి, పులిచర్ల, కోమటి కుంట తండా, నీమా నాయక్ తండా, కుంకుడు చెట్టు తండా, తదితర గ్రామాల్లో ఎక్కువగా ఈ పంటలను వేశారు. వరి పంటలో గిట్టుబాటు లేకపోవడంతో కనీసం అపరాలైనా కలిసి వస్తాయని గంపెడాశ పెట్టుకున్నారు. అయితే



ఆశించిన మేర ఫలితం దక్కకపోవడంతో వారంతా ఆయా పంట పొలాల్లో పశువులను విడిచిపెట్టి మేపుకుంటున్నారు. ఎకరా భూమిలో మినప సాగుకు విత్తనాలు, పురుగు మందుల పిచికారీ తదితరాలకు సుమారు 15 వేల రూపాయల వరకు వెచ్చించినట్టు చెపుతున్నారు. కనీసం పెట్టుబడులు కూడా రాని దుస్థితి ఏర్పడిందని అంటున్నారు. పాల్తీ తండా, చలకుర్తి, పర్వేదుల గ్రామాల్లో ఈ పంట దిగుబడి లేకపోవడంతో చేసేది లేక ఆయా రైతులు పంటను పశువులకు మేపుతున్నారు. వ్యవసాయంలో ఏటేటా ఇలా నష్టాలు వస్తుండడంతో మున్ముందు సాగును ఎలా చేయాలో ఏమిటో అర్థం కావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఏఎమ్ఆర్పీ 8,9 డిస్ట్రిబ్యూటరీ కాలువకు, అలాగే ఎడమ కాలువకు 10 రోజులు నీటి విడుదల చేస్తే కొంతవరకు భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రెండు ఎకరాల పొలం పూర్తిగ ఎండి పోయింది :పాల్తీ మంగ్ల నాయక్-పాల్తీ తండ

నాకున్న రెండు ఎకరాలలో వరి పంట సాగు చేశాను. బోరు పూర్తిగా ఎండి పోయింది. చుక్క నీరు కూడా రావడం లేదు. ఏ ఎం ఆర్పీ 8, 9 డిస్ట్రిబ్యూటరీ కాలువకు నీళ్ల విడుదల చేస్తారని అనుకున్నాము. కానీ నీళ్లు విడుదల చేయక పోవడంతో పొలం పూర్తిగా ఎండి పోయింది.

10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం

నవతెలంగాణ-పెద్దవూర

ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇప్పటిడి చదివి లక్ష్యాన్ని సాధించాలని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రైమ్ స్కూల్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు తనఫౌండేషన్ ద్వారా పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మారేం రవీందర్, రేపాల అశోక్, గుంటుక రామాంజి రెడ్డి,గౌసొద్దీన్, సుదర్శన్, మేదరి దేవేందర్, జంగాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం పీఎస్ లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి వివరాలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా మౌనిక, ఎమ్మెల్యేగా జే. ప్రణీత్, డీఈఓగా భావన, కలెక్టర్ గా యశ్వంత్ కుమార్, ఎంపీడీవో గా వరుణ్ తేజ్, ఎంఈఓగా వర్షిత్, సర్పంచ్ గా సాయి కృష్ణ , ఎస్ఎంసి చైర్మన్ గా హెచ్ఎంగా వాగ్దేవి డాక్టర్ గా శృతి, నవదీప్, భువనేష్, మరియు ఉపాధ్యాయులుగా కొందరు విద్యార్థులు పాత్రను పోషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి ఉపాధ్యాయులు జి సునీత, వి.. పార్వతి కే కనకయ్య జి వెంకటాచారి, జె. స్వప్న, కావ్య, భాగ్యలక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రామ ప్రజారోగ్యమే తమ లక్ష్యంఅని ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్ ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సంధ్య డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్యానికి ఉపయోగపడే పలురకాల మందులను పంపిణీ చేశారు. మున్ముందు కూడా ముత్తిరెడ్డిగూడెం గ్రామ స్వచ్ఛంద సేవ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య బాగు కోసం ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు సంతోషిస్తూ ఎంపిటిసి రాంపల్లి కృష్ణ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

బూర నర్సయ్య గెలుపు ఖాయం

నవతెలంగాణ-రాజాపేట

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో మూడోసారి బీజేపీ అత్యధిక మెజార్టీ సాధించనుందని భువనగిరి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ కన్వీనర్లు రాజాపేట లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి ఎంపీ స్థానానికి బిజెపి కాంగ్రెస్ మధ్య పోటీ ఉంటుందని బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ భారీ మెజారిటీతో గెలుపొందనున్నాడని అందుకు మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలే ప్రధాన కారణం అన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీకి ఓటేయాలని దేశ రక్షణ కోసం ధర్మం కోసం భాగస్వామ్యం కావాలని అశోక్ గౌడ్ కోరారు. రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కుమ్మరి లక్ష్మణ్ తదితరులున్నారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే అమిత్ షా సభకు బయలుదేరారు. ఈకార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, గిరిజనమోర్చా రాష్ట్ర నాయకులు కార్యదర్శి శ్రీనునాయక్, ఓబీసీ జిల్లానాయకులు కుమ్మరి లక్ష్మణ్, మండల నాయకులు బుర్గు శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్ రెడ్డి, బోనాల కరుణాకర్, కోల శ్రీను, బర్మ శ్రీశైలం, కొత్తపల్లి ప్రసాద్, సిద్దాల రాము, చాప పంల్లేషం, పెంట నాగరాజు, రంగ నరేష్, చిగుళ్ల బీరప్ప, గొడుగు గణేష్, మ్యాక సిద్దులు తదితరులు వెళ్లారు.

తైబజారు వేలం రద్దు

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే తైబజారు సంత వేలంపాట సరైన ధర రాని కారణంగా రద్దు చేస్తూ ఈనెల 18వ తేదీన మరోసారి వేలంపాట నిర్వహించనున్నట్లు రాజాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి తెలిపారు. డిపిఓ ఆదేశాల మేరకు కనీసం రూ.1,53,000 వేలంపాట ఉండాలని నిబంధనలు ఉండగా వేలంపాటను రద్దు చేస్తున్నట్లు భాస్కర్ రెడ్డి చెప్పారు.

మీసేవ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

వినియోగదారునితో దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడాడంటూ మీసేవ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు తహశీల్దార్కు, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కురుమేడు గ్రామానికి చెందిన దళిత తాపీ మేస్త్రి గాదరి జంగయ్య సోమవారం కురుమేడు గేటు మీద ఉన్న మీసేవ కేంద్రానికి వెళ్లి పీఎం విశ్వకర్మ లోన్ అప్లై చేయడానికి మీసేవకు వెళ్లగా సైట్ రావడంలేదని ఇక్కడ అప్లై చేయమని తెలపగా.. నెలరోజుల నుంచి ఎందుకు రావటం లేదని గాదరి జంగయ్య ప్రశ్నించాడు. అప్లైచేయను ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ దురుసుగా దుర్భాషలాడాడని జంగయ్య వాపోయాడు. అర్జెంటుగా అప్లైచేయాలంటే అధికంగా డబ్బు వసూలు చేస్తున్నాడని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. గతంలో కురంపల్లి గ్రామానికి చెందిన చెవిటి ధనుంజయ అత్యధిక రుసుములు చేస్తున్నారని, కలెక్టరేట్లో అప్పీల్ చేయగా కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నటువంటిపై అధికారులు మాత్రం ఎలాంటిచర్యలు తీసుకోలేదన్నారు. లోన్ అప్లై చేయమంటే చెప్పుతో కొడతా అని అన్నాడని మీసేవ నిర్వాహకుడు అన్నాడని తాసిల్దార్కు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా బాధితుడు గాదరి జంగయ్య తెలిపారు. అసలు మీసేవ కేంద్రం ఓ వికలాంగుని పేరున ఏర్పాటు అయిందని తెలిపాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్య తీసుకుని మీసేవ కేంద్రాన్ని రద్దు చేసి, స్థానికులకు అవకాశం కల్పించాలని గిరిజన పోరాట హక్కుల సమితి రాష్ట్ర నాయకులు కేతావత్ కిషన్ నాయక్ కోరారు.

పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మంగళవారం పంపిణి చేశారు.10 వ తరగతి విద్యార్థులు రేపు జరగబోయే పరీక్షలలో మనోధైర్యంగా ఉండి పరీక్షలు రాయాలని జై కేసారం బీఆర్ఎస్వి నాయకులు దొడ్డి గణేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో జైకేసారం నాయకులు గంగాదేవి శివ,దొడ్డి మచ్చగిరి, గంగాదేవి బాలకృష్ణ, కొర్పుల నరేష్, కంచర్ల మత్స్యగిరి, కళ్లెం నవీన్, దొడ్డి శివ, ఆడెపు వినయ్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ఠఉత్సవాలు

నవతెలంగాణ-రాజాపేట

మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో మంగళవారం సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయపూర్ణ ప్రతిష్ట ముహూర్తపు ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయంకాలం అంకురారోపణతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు సభ్యులు కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, మాదిరెడ్డి కళావతి నాగిరెడ్డి, కూర కళ్యాణి బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు పుణ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు. 13వ, తేదీ బుధవారం సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రిత్విగ్వరణం, గురుపూజ, దీక్ష ధారణ, యజ్ఞ, నిర్వేగ్న సర్వదేవతా ప్రార్థన, చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్

నవతెలంగాణ-నిడమనూరు

యాదాద్రి గుట్టపై బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరపున వెళ్ళిన దళిత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను నేలపై కూర్చోబెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి వారి సతీమణులు సైతం కుర్చీలలో కూర్చొని మల్లు భట్టి విక్రమార్క పట్ల కులవివక్ష పాటించారని ఇది వారి అగ్రకుల దురహంకారానికి నిదర్శనమని తక్షణమే సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ దుర్మార్గమైన అమానుష సంఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. టెంపుల్ ఈవోపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని టెంపుల్ ఈవో పై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వింజమూరి శివ. వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా తరుణ్, ఉపాధ్యాయులుగా ప్రచిత, భార్గవి, కౌశిక్, లింగస్వామి, మరి కొంతమంది విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు గోపి, దుర్గాబాయిలో బహుమతులు అందజేశారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పలిగొండరూరల్

మండల పరిధిలోని లింగరాజు పల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధుల ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.